నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
గురువారం 12 మార్చి 2026


# పేరూరు పంచాయతీలో






# అడ్డూ అదుపు లేని తెలుగు తమ్ముళ్లు

- వైసిపి నాయకులు చంద్రగిరి నియోజకవర్గంలో ఇసుక మట్టి చెరువుల కబ్జాలతో ప్రకృతిని నాశనం చేస్తున్నారని ఒకవైపు విమర్శ..
- మరోవైపు కూటమి ప్రభుత్వంలోని జనసేన నాయకులే పేరూరు చెరువులో తెలుగు తమ్ముళ్లు ఆక్రమణలు చేశారని వీడియో తీసి సోషల్ వాట్సప్ గ్రూపులోకి పంపిన వైనం..
- అయినా తీరుమారని తెలుగు తమ్ముళ్లు..
- ఆక్రమణలను తొలగించమని ఎమ్మెల్యే చెప్పినా రెవెన్యూ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదు.. దీని వెనుక ఆంతర్యమేమిటో మరి..!

**తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్.** చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి, అవకాశాలు కల్పించాలని దృఢంగా ప్రయత్నిస్తుంటే, అదేవిధంగా ఏ నియోజకవర్గం లో లేని విధంగా సీఎం రిలీఫ్ ఫండ్‌ను చంద్రగిరి నియోజకవర్గానికి తెప్పించి సంబంధిత బాధితులకు పెద్ద ఎత్తున ఇవ్వడం జరుగుతుంది. ఇకపోతే నియోజకవర్గంలో వైసిపి ప్రభుత్వం లో గుంతల మయంగా ఉన్న రోడ్లను పూడ్చివేసి బ్రహ్మాండంగా వివిధ ప్రాంతాల్లో రోడ్ల ను నిర్మించడం జరిగింది. ఇంకా సంక్షేమ ఫలాలను అందిస్తూ నియోజకవరా న్ని అభివృద్ధి వైపు పరుగులు తీయిస్తుంటే తెలుగు తమ్ములు మాత్రం ప్రభుత్వ భూ ఆక్రమణలో చెడ్డ పేరు తీసుకుని వస్తున్నారని ఆరోపణలు. తిరుపతి రూరల్ మండలం పేరూరు గ్రామపంచాయతీలో పేరూరు రెవెన్యూ కు సంబంధించిన హైవే రోడ్డుకు అనుకొని మిగతా 4లో..

పేరూరు పంచాయతీలోని హైవే అనుకుని ప్రభుత్వ చెరువు కాలువ భూమిలో రూములు నిర్మించిన తెలుగు తమ్ముళ్లు



# ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం..

- ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దుపై తొలి సంతకం చేసిన సీఎం
- రైతుల సమస్యలను పరిష్కరించేందుకే రీసర్వే
- 218 మంది రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాని

వివరాలు 2లో


5 లో

గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్‌పివిటీకా కార్యక్రమాన్ని

# ప్రారంభించిన డిఎంహెచ్ఓ



8 లో

# శ్రీకాళహస్తీశ్వరుడి సేవలో శృంగేరి పీఠాధిపతి


8 లో

మీ ఇంట్లో పిల్లలకు ఇలాగే..

# వండి పెడతారా..?

విద్యార్థుల భోజనంలో
నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు..
రాష్ట్ర ఫుడ్ కమిషన్ హెచ్చరిక"
నాయుడుపేట, పెళ్లకూరు
మండలాల్లో ఆకస్మిక తనిఖీలు




- 2026-27 విద్యా సంవత్సరానికి రూ.118.89 కోట్లు కేటాయింపు
- మెరుగైన సౌకర్యాల కల్పనకు నిధులు..
- సాంకేతిక బోధనకు ప్రాధాన్యత..

5లో..

# విద్యారంగ అభివృద్ధికి టీటీడీ పెద్దపీట

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్** టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యా సంస్థలకు పెద్దపీట వేస్తూ వాటి సమగ్రాభివృద్ధికి 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.118.89 కోట్లు నిధులు కేటాయించింది. అత్యాధునిక సాంకేతికత, విద్యార్థుల సామర్థ్యాల పెంపు, నైపుణ్యాభివృద్ధి శిక్షణ తదితర అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ విద్యా శాఖలో సమగ్ర మార్పులు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# ఏఐఫర్ఆల్ సింపోజియం విజయవంతం

## కృత్రిమ మేధస్సుతో భవిష్యత్తుకు అభివృద్ధి : విసి ఉమ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** పద్మావతి మహిళా వర్సిటీ డీఎస్టీ క్యూరీ ఏఐ కేంద్రం ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు నిర్వహించిన ఏఐ ఫర్ ఆల్-- సింపోజియం 2026 విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి వివిధ రాష్ట్రాల నుంచి పలు విద్యాసంస్థలకు




చెందిన 105 మంది విద్యార్థులు పాల్గొని పోస్టర్లు, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్లు, పేపర్ ప్రజెంటేషన్లు, కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత ప్రాజెక్ట్ ఆలోచనలు ప్రదర్శించారు. బుధవారం జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్సిటీ విసి ప్రొఫెసర్ వి.ఉమ హాజరై కృత్రిమ మేధస్సుతో భవిష్యత్తుకు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతని తెలిపారు. విద్యార్థులు పరిశోధన ఆవిష్కరణలలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఇలాంటి అకడమిక్ కార్యక్రమాలు విద్యార్థుల్లో ప్రజెంటేషన్ నైపుణ్యాలు ప్రాయోగిక జ్ఞానాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. వివిధ విద్యాసంస్థల మధ్య సహకారం ద్వారా జ్ఞాన వినిమయం సాంకేతిక అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. యువ పరిశోధకులు కృత్రిమ మేధస్సును సమాజ అభివృద్ధి సమస్యల పరిష్కారానికి బాధ్యతాయుతంగా వినియోగించాలని పిలుపునిచ్చారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్. ఉషా మాట్లాడుతూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. అలాగే విద్యార్థులు కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను అధ్యయనం చేసి తమ ప్రతిభను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల ప్రజెంటేషన్లను ప్రొఫెసర్ ఎం.ఉషారాణి, డా.బి.విశాలి, డా.జి.సుభాషిణి, డా.వి.మంజునాథ్, కె.శాలిని, డా.వి.జ్యోత్స్న కల్పన న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి పరిశీలించారు. ఇందులో పాల్గొని 16 మంది విద్యార్థులు ఉత్తమ ప్రజెంటేషన్లో అందించిన వారిని ఎంపిక చేసి బహుమతులు ప్రశంస పత్రాలు అందజేశారు. పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. కార్యక్రమాన్ని ప్రొఫెసర్ పి.వెంకట కృష్ణ ప్రొఫెసర్ వై. భవాని కుమార్ కన్వీనర్లుగా వ్యవహరించారు.

# క్యాన్సర్ రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలి



**- క్యాన్సర్ అవగాహన కరపత్రాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే**
**- మొబైల్ క్లీనింగ్ యూనిట్ ను ప్రారంభించిన శాసనసభ్యులు నాని**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** క్యాన్సర్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని పిలుపు నిచ్చారు. చంద్రగిరి మండలం నారావారి పల్లి సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్విమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో నేషనల్ గైనకాలజికల్ క్యాన్సర్ దినోత్సవం 2026 బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు స్థానిక వైద్యులు కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు.క్యాన్సర్ అవగాహన కరపత్రాన్ని ఎమ్మెల్యే నాని ఆవిష్కరించారు. అంతకుముందు ఆసుపత్రి ఆవరణములో ఏర్పాటుచేసిన క్యాన్సర్ రకాలు వాటి నివారణ మార్గాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన బ్యానర్లను ఎమ్మెల్యే పరిశీలించారు. అంతకుముందు మొబైల్ క్యాన్సర్ యూనిట్ ను పింక్ బస్సును ఫ్యాషన్ సభ్యులు నాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్యాన్సర్ లేని సమాజం కోసం కృషి చేయాలని చెప్పారు. మొబైల్ యూనిట్ ద్వారా క్యాన్సర్ పరీక్షలను నిర్వహించుకుని సక్రమమైన పద్ధతులు మందులు వాడితే క్యాన్సర్ వ్యాధి ప్రారంభ దశలో పూర్తిగా నివారించవచ్చునని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని కార్యక్రమాన్ని చేపట్టిందని, పేద ప్రజలకు అనేక ఉచిత ఆరోగ్య సేవలను అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ వైద్యులు డాక్టర్ శివశంకర్, నారావారిపల్లి ఆస్పత్రి ఇంచార్జ్ డాక్టర్ రవికుమార్, కూటమి ప్రభుత్వ నాయకులు, అధికారులు, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పది పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధించాలి-ఎంపీడీవో

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని వెదురుకుప్పం ఎంపీడీవో ఎల్ పురుషోత్తం అన్నారు. మూడు రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ మార్చి 16 నుండి జరగనున్న పదవ తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా నూరు రోజుల యాక్షన్ ప్లాన్ను రూపొం దించి అమలు చేయడం జరిగిందన్నారు. కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ శంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఈ పంట నమోదు వివరాల సామాజిక తనిఖీని పరిశీలించిన ఏవో మమత

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రపురం మండలం రబీ సీజన్ 2026లో రైతులు సాగుచేసిన పంటల ను ఈ క్రాఫ్ నమోదు వివరాలను తెలుసుకునేందుకు ఈ పంట సామాజిక తనిఖీ గ్రామ సభ ఎంతగానో ఉపయోగ పడుతుందని మండల వ్యవసాయ అధికారిని మమత అన్నారు. రైతు సేవ కేంద్రంలో ఈ పంట నమోదు చేసిన వివరాల జాబితాను సామాజిక తనిఖీ గ్రామ సభలో భాగంగా ఆమె పరిశీ లించారు. బుధవారం మండలంలోని గంగిరెడ్డిపల్లి రైతు సేవా కేంద్రంలో నిర్వహించిన సామా జిక తనిఖీ గ్రామ సభకు ఆమె హాజరయ్యారు. ఈ సందర్భ ంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో గ్రామసభలను నిర్వ హించి, ఈ పంట యాప్ లో నమోదు చేసిన వివ రాలను వెల్లడిస్తారని అన్నారు. ఏవైనా పంట నమోదులో మార్పులు ఉంటే సరి చేసుకు నేందుకు సంబంధిత రైతు సేవ కేంద్రాల్లోని వి



ఏఏల దృష్టికి తీసుకువచ్చి, గ్రీవెన్స్ లో వినతి పత్రాన్ని అందించేందుకు ఈనెల 16వ తేదీ వరకు గడువు ఉందని చెప్పారు. గంగిరెడ్డిపల్లి రైతు సేవా కేంద్రం పరిధిలో 155 మంది రైతులకు గాను 243 ఎకరాల్లో అన్ని పంటలకు సంబంధించిన వివరాలను ఈ క్రాఫ్ నమోదు చేసినట్లు చెప్పారు. అలాగే సంబంధిత రైతు సేవ కేంద్రాలలో పంట నమోదు చేసిన రైతుల వివరాల జాబితాను నోటీసు బోర్డులో అందు బాటులో ఉంచినట్లు వివరించారు. ఈ కార్యక్ర మంలో ఏఈఓ భాగ్యలక్ష్మి రైతులు పాల్గొన్నారు.

## మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది:ఎమ్మెల్యే నాని

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం మామిడి రైతులను ఆదుకుంటుందని చంద్రగిరి ఎమ్మెల్యే నాని తెలిపారు. చంద్రగిరి మండలం నారావారి పల్లి గ్రామంలో మామిడి రైతులకు 50 శాతం సబ్సిడీ కవర్ల పంపిణీ కార్యక్రమం



బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రైతులకు కవర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు అన్ని విధాల అండదండలు అందిస్తుందని తెలిపారు. చంద్రగిరి మండలం మొత్తం 11 లక్షల 25వేల కవర్లను (మామిడికాయల తొడుగు) ఉద్యానవన రైతులకు అందించనున్న కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే చెప్పారు. త్వరలోనే ప్రతి రైతుకు ఈ కవర్లు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మామిడికాయలకు ఈ కవర్లు తొడగడం వల్ల నాణ్యమైన పంట దిగుబడి కి వచ్చి రైతు మంచి లాభాలు ఆర్జిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## బొలెరో ఢీకొని ఇద్దరు మృతి

**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:** పెద్దపంజాణి మండలం మాదనపల్లి క్రాస్ వద్ద బొలెరో ఢీకొనడంతో ఇద్దరు యువకులు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు పెద్దపంజాణి మండలం కమ్మినాయనిపల్లి గ్రామానికి




చెందిన వెంకట ముని కుమారుడు భరత్ కుమార్, ఇదే గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం కుమారుడు శ్రీధర్ ఇరువురు పుంగనూరు జాతర కు మంగళవారం రాత్రి బయలుదేరి వెళ్లారు. బుధవారం ఉదయం తిరుగు ప్రయాణంలో పుంగనూరు-రాజు పల్లి రోడ్డులో మాదనపల్లి బస్టాప్ వద్ద గిరీష్ అనే స్నేహితులతో మాట్లాడుతుండగా బొలెరో వాహనం అతివేగంగా వచ్చి టూవీలర్ పల్సర్ ను ఢీకొనడంతో శ్రీధర్ ,భరత్ కుమార్ ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు.ఈ ఘటనలో గిరీష్ కు కాలు విరిగింది.భరత్ కుమార్ చెన్నై ఎంజీఆర్ కాలేజీలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈ మేరకు పోలీసులు క్రైమ్ నెంబర్ 26/2026గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సివిల్ ర్యాంక్ 360 సాధించిన విద్యార్థినికి సన్మానం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** కృష్ణమ్మగారి జీవనధార ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు క్రిష్ణమ్మ గారిజనార్ధన్ ఆధ్వర్యంలోపలమనేరు



మండలంలోని జల్లారుపల్లె గ్రామానికి చెందిన జయశ్రీ సివిల్స్ 360 ర్యాంకు సాధించినారు. ఆ విద్యార్థినికి ఫౌండేషన్ తరపున సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కోటీశ్వర్,మోహన్, జిల్లేడు అరుణ్, లాయర్ రవి, తదితరులు పాల్గొన్నారు.

## అనుమానస్పదంతో యువకుడు మృతి

**ఎస్ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** అనుమానాస్పదంతో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు ఎస్ఆర్ పురం



ఏఏ డబ్ల్యూ, గ్రామానికి చెందిన పి. మాతయ్య మంగళవారం ఉదయం గ్రామం సమీపంలో నాగయ్య కుంట చెక్ డాం వద్ద రక్తపు గాయాలై పడి ఉండగా, గ్రామస్తులు చూసి, అతనికి ప్రథమ చికిత్స చేయించారు. ఆ తరువాత ఇంటికి తీసుకొచ్చారు. బుధవారం రాత్రి మాతయ్య చనిపోవడంతో, మాతయ్య తల్లి తన కుమారుని మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు సమాచారం తెలుసుకున్న కార్వేటి నగరం సీఐ హనుమంతప్ప, ఎస్సై సుమన్ సంఘటన స్థలాన్ని పరిశీలించి, గ్రామంలో విచారించారు. మాతయ్య తల్లి ఎర్రమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానస్పద కేసు నమోదు చేసి. దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుమన్ తెలిపారు.

## శృంగేరి పీఠాధిపతికి పంచగ్రంథాల పుస్తకాలు పంపిణీ

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శృంగేరి పిఠాధి పతి శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి వారికి ప్రసూనా దొరస్వామిచే శ్రుతిస్మృతి పురాణాలు సామన్యము సంకలనముతో రూపొందిన పంచగ్రంధాలను భక్తిశ్రద్ధలతో మహా స్వాములు వారికి అందించారు. భారతీయ సంస్కృతి. సంప్రదాయాలకు నిలయాలు మన దేవాలయాలు దేవాలయం సంప్రదాయం అచారాలను భావితరాలకు అందించాలనే ఆశయంతో శ్రీకాళహస్తి మహా క్షేత్రం మహత్యం మహా గణపతి పురాణం, భార తీయ సంస్కృతి, సంప్రదాయం శ్రీకాళహస్తి తాత్విక్ రహస్య ప్రకాశం. శ్రీ జ్ఞానామృతం అను ఐదు గ్రందాలను శ్రీశృంగేరి పిఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతీ మహా స్వామికి అందించారు.



## ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



**యాదమరి మేజర్‌న్యూస్ :** మండలంలో కె.గొల్లపల్లె హైస్కూల్ ప్లస్ నందు బుధవారం పాఠశాల వార్షికోత్స వంను ఘనంగా నిర్వహించి నారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్, హెచ్‌ఎం ఎపి.లలిత. పాఠశాల వార్షిక నివేదిక నిర్వహించినారు . 25 సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లలు చక్కగా చేసారు. క్రీడలు, ఆటలపోటీల్లో విజేతలకు బహు మతులను ప్రదానం చేశారు. అలాగే మహిళ టీచర్స్ 19 మందిని పురుష ఉపాధ్యాయులును సన్మానించి సత్కరించారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం జరిపించినట్లు హెచ్‌ఎం. తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలికల భవిష్యత్ ఆరోగ్యానికి హెచ్‌పీవీ టీకాలు

**గుడిపాల మేజర్‌న్యూస్:** గుడిపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాలికల ఆరోగ్య పరిరక్షణకు హెచ్‌పీవీ టీకా కార్యక్రమం మండల వైద్యాధికారి డాక్టర్ సంధ్య ఆధ్వర్యంలో జరిగింది. 14 సంవత్స రాల వయస్సు గల బాలికలకు హెచ్‌పీవీ టీకాలు వేశారు. భవిష్యత్తులో మహిళల్లో వచ్చే కొన్ని రకాల క్యాన్సర్ వ్యాధులను నివారించడానికి ఈ టీకా ఉపయోగపడుతుందని వైద్య సిబ్బంది తెలిపారు. డాక్టర్ మాట్లాడుతూ "ఈనాటి బాలికలే రేపటి తల్లులు. వారి ఆరోగ్యమే కుటుంబం, సమాజానికి ఎంతో ముఖ్యమైంది. చిన్న వయస్సులోనే హెచ్‌పీవీ టీకా వేయించుకోవడం ద్వారా భవిష్యత్తులో క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు" అని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది సునీత, తేజస్విని, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీపీ

**– పోషకాహార పంపిణీపై ఎంపీపీ ఆరా**



**గుడిపాల మేనేజర్‌న్యూస్ :** మండలంలోని చిత్తపార గ్రామ అంగన్వాడీ కేంద్రాన్ని ఎంపీపీ గోళ్ళ హరి ప్రసాద్ చౌదరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రం లో నిర్వహణ విధానం, పిల్లలకు అందిస్తున్న సేవల ను పరిశీలించారు. హాజరు పట్టికను పరిశీలించి చిన్నారులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, పోషకాహార పంపిణీ సక్రమంగా జరుగుతున్నదా లేదా అని అంగన్వాడీ సిబ్బందిని ప్రశ్నించారు. అంగన్వాడీ కేంద్రంలో ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల లోపు బాలబాలికలు కలిపి మొత్తం పది మంది పిల్లలు ఉన్నట్లు ఎంపీపీ తెలిపారు. చిన్నారులకు అందించే బాలామృతం, గుడ్లు , ప్రభుత్వం అందిస్తున్న ఇతర పౌష్టికాహార సదుపాయాలు సక్రమంగా అందుతున్నాయని స్థానిక గర్భిణీలు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా గర్భిణులకు చరవాణి ద్వారా సంప్రదించి వారికి ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం సక్రమంగా అందుతున్నదా లేదా అని ఎంపీపీ ఆరా తీశారు. పిల్లల ఆరోగ్యం, పోషకాహారం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చందు, నిత్య, సురేష్, గోవిందయ్య, ఆది, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

**– ఎంపీడీవో ఏపీఆర్ కుమార్**

**శాంతిపురం మేజర్ న్యూస్ :** అనికెర గ్రామ పంచాయతీలో గల బ్రాహ్మణ కొత్తూరు బెళ్ళకోగిల గ్రామాలలో ట్రాన్స్ పార్మర్ రిపేరు కారణంగా నీటి సమస్య వున్నదని గ్రామస్తుల వద్ద నుండి ఫిర్యాదు వచ్చినందున ఎంపీడీఓ ఏపీ ఆర్ కుమార్, పిడిఓ వనిత ఇంజ నీరింగ్ సహాయకులు దీప కలిసి బ్రాహ్మణ కొత్తూరు బెళ్ళకోగిల గ్రామాలను పరిశీలించారు. ప్రస్తుతం బెళ్ళకోగిలలో దూరంగా వున్నటువంటి ట్రాన్స్ పార్మర్ ను త్రాగునీటి బోరు దగ్గరకు మార్చాలని, బ్రాహ్మణకొత్తూరులో వున్న ట్రాన్స్ పార్మర్ కు హెచ్ పి సౌమర్థ్యం లేనందున త్రాగునీటి సమస్య ఎదురవుతున్నదని, కొత్త ట్రాన్స్ పార్మర్ అమర్చిచే సమస్య తీరుతుందని దీనికి ప్రతిపాదనలు తయారు చేసి, రెస్కో శాఖ వారి ప్రతిపాదనలు పంపి నీటి సమస్యను పరిష్కరిస్తామని ఎంపీడీఓ తెలిపారు. అలాగే కొత్త ట్రాన్స్ పార్మర్లలో అక్రమముగా కరెంటు తీసుకున్నయెడల వారిపై తగు చర్యలు తీసుకుంటామని, దీనికి రైతులు, గ్రామస్తులు సహకరించాలని ఎంపీడీఓ తెలిపారు.



# తిరుపతి ప్రాంతాన్ని అరుదైన ఖనిజ కారిడార్‌లో చేర్చాలి

**– ఎంపీ గురుమూర్తి విజ్ఞప్తి**



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** అరుదైన ఖనిజాల అభివృద్ధి, వాటి ఆధారిత పరిశ్రమలకు ప్రోత్సాహం కల్పించే అంశంపై తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి లోక్‌సభలో ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌లో అరుదైన ఖనిజాల కారిడార్ల ఏర్పాటు, తిరుపతి ప్రాంతాన్ని కూడా అందులో చేర్చే అవకాశాలపై కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన వివరాలు కోరారు. ఈ ప్రశ్నకు కేంద్ర సిబ్బంది వ్యవహారాలు, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్లు శాఖతో పాటు ప్రధాన మంత్రి కార్యాలయ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ సమాధానం ఇచ్చారు. కేంద్ర బడ్జెట్ 2026--27లో ఖనిజ సంపద కలిగిన తీర రాష్ట్రాలైన ఒడిశా, కేరళ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలలో ప్రత్యేక అరుదైన ఖనిజాల కారిడార్ల ఏర్పాటుకు మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. ఈ కారిడార్ల ద్వారా దేశంలో అరుదైన ఖనిజాల ఆధారిత పరిశ్రమలను అభివృద్ధి చేయడం, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడగల శక్తివంతమైన వ్యవస్థను నిర్మించడం లక్ష్యంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నియోడియమియం, ప్రసియోడియమియం, సమారియం వంటి అరుదైన ఖనిజాల ఉత్పత్తిని పెంచడం, వాటితో తయారయ్యే అయస్కాంతాల దేశీయ తయారీకి ప్రోత్సాహం ఇవ్వడం లక్ష్యంగా ఉందన్నారు. అలాగే అరుదైన ఖనిజాల తవ్వకం నుండి తయారైన ఉత్పత్తి వరకు జరిగే మొత్తం ప్రక్రియలో రాష్ట్రాలు కీలక పాత్ర పోషించేలా కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని మంత్రి తెలిపారు. ఈ కారిడార్ల కోసం తగిన ప్రాంతాలను రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి గుర్తించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. భవిష్యత్ దశల్లో ఆంధ్రప్రదేశ్‌లో, ముఖ్యంగా తిరుపతి ప్రాంతాన్ని కూడా ఈ కార్యక్రమంలో చేర్చే అవకాశాలను పరిశీలించాలని ఎంపీ కోరారు.

# అభ్యసన స్థాయి అంచనాకు పరాఖ్ సర్వేక్షణ కీలకం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** విద్యార్థుల అభ్యాస స్థాయిని సమగ్రంగా అంచనా వేసే దిశగా పరాఖ్ సర్వేక్షణ్ ఎంతో కీలకమని డిఇఓ కెవిఎన్ కుమార్ పేర్కొన్నారు. జిల్లాలో విద్య నాణ్యతను మరింత మెరుగుపరచాలని లక్ష్యంతో పరాఖ్ రాష్ట్రీయ సర్వేక్షణ్ 2024- హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్ అమలుపై అధ్యాపకులకు రెండు రోజులు జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం ఎడిపై స్కూల్లో ప్రారంభమైంది. బుధవారం జరిగిన కార్యక్రమానికి డీఈఓ ముఖ్యఅతిథిగా హాజరై జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గౌరీ శంకరరావుతో కలసి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల అభ్యాస స్థాయిని సమగ్రంగా అంచనా వేసే దిశగా పరాఖ్ కీలకమని, విద్యార్థుల అభ్యాస ఫలితాలనుమరింత మెరుగు పరిచేందు కు ఉపాధ్యాయులు నూతన బోధన విధానాలను సమర్థవంతంగా అమ లు చేయాలని సూచించారు. గౌరీ శంకర్రావు పాల్గొని ఉపాధ్యాయు లకు శిక్షణపై మార్గదర్శకం చేశారు. హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్ ద్వారా విద్యార్థుల విద్యా పురోగతితో పాటు వారి వ్యక్తిత్వ వికాసాన్ని కూడా సమగ్రంగా అంచన వేయవచ్చని తెలిపారు.జిల్లాలోని వివిధ మండలాల నుంచి హాజరైన విద్యాశాఖ అధికారులు, రిసోర్స్ పర్సన్స్,





ఉపాధ్యాయులు రెండు రోజుల శిక్షణలో పాల్గొని పరాఖ్ సర్వేక్షణ ఫలితాలు, హెచ్పిసి అమలు విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష, సంయుక్తంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు, జిల్లాలోని మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్ లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో మొదటి స్థానంలో నిలిస్తే రూ.5 వేలు బహుమతి

**– డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు**

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో చదువు తూ పదవ తరగతి పరీక్షల్లో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.5వేలు నగదు బహుమతి అందిస్తానని ప్రముఖ సంఘ సేవకులు డా.యల్లంపాటి కోటేశ్వరబాబు ప్రకటిం చారు. పట్టణంలోని భాస్కర్ పేట, పానగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షలు రాయబోతున్న 65 మంది విద్యా ర్థులకు బుధవారం ఆయన పరీక్ష సామాగ్రి అందజేశారు. కోటేశ్వరబాబు మాట్లాడు తూ "పదవ తరగతి అనేది ప్రతి విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన మలుపు. పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదు. ప్రతి విద్యార్థి పట్టుదలతో, క్రమశిక్షణతో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిం చాలి. ఈ ఏడాది శ్రీకాళహస్తి మండలం, శ్రీకాళహస్తి పట్టణం మొత్తం కలిపి 546 మంది విద్యార్థులకు పదవ తరగతి పరీక్ష సామాగ్రి అందజేశామని గర్వంగా ప్రకటించారు. విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంచేందుకు, మండలం, పట్టణ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన వారికి రూ. 5,000 నగదు పురస్కారం ప్రకటించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.



## పన్ను వసూళ్ల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు

**నగరి మేజర్ న్యూస్ :** పట్టణ ప్రజలకు ముఖ్య విజ్ఞప్తి 2025-26 ఆర్థిక సంవత్సరం ఈనెల 31న ముగియున్నందున పురపాలికకు చెల్లించవలసిన ఆస్థి పన్ను, నీటి చార్జీలు, ఖాళీ స్థలాల పన్ను బకాయిలను వెంటనే పురపాలక సంఘ ప్రత్యేక కౌంటర్ నందుగాని, సంబంధింత స్వర్ణ వార్డు కార్యాలయంలో రుసుం చెల్లించి తగు రసీదులు పొందాలని తెలిపింది. అల చెల్లించని భవన యజమానుల ఆస్థిని పురపాలకసంఘ చట్టము 1965 మేరకు జప్తు చేయబడును, సదరు భవనమునకు నీటికొళ్ళాయి కనెక్షన్, కరెంట్ సర్వీసు తొలగించుటకు తగు చర్యలు గైకొనబడునని తెలియజేయబడును. పట్టణ ప్రజలకు అందరూ సహకరించి పురపాలక సంఘ అభివృద్ధికి తోడ్పడవలసినదిగా తెలియ జేయడమైనది.

## చెట్ల నరికివేతపై కలకలం

**పుత్తూరు మేజర్‌న్యూస్:** పట్టణంలోని మిషన్ బంగళా రోడ్‌లో ఉన్న చర్చ్ మైదానంలో పచ్చని చెట్లను నరికివేయడం వివాదాస్పదంగా మారింది. బుధవారం ఉదయం చెట్లను నరుకుతున్న విషయం గమనించిన స్థానిక క్రైస్తవులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. చెట్ల నరికివేతను ఆపాలని ప్రశ్నించిన క్రైస్తవులపై కొంతమంది రియల్టర్లు దాడికి దిగినట్లు బాధితులు ఆరోపించారు. ఈ ఘటనలో కొందరి దుస్తులు చించివేయబడ్డాయని వారు తెలిపారు. సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని నరికివేసిన పచ్చని చెట్లను, వాటి కోసం ఉపయోగించిన పనిముట్లను స్వాధీనం చేసుకున్నారు. అయితే ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసి నప్పటికీ వెం టనే స్పందిం చలేదని క్రైస్త వులు పేర్కొ న్నారు.



**NAME CHANGE NOTICE**

(For Army Records Purpose)I, Army No. 4576906A, Ex-Havildar M. Narasimha Reddy, resident of Door No 10-52 , Pedda Kothur, Murakam battu , Chittoor teb and Distt (A.P) , do hereby notify that I have changed the name of my son as follows:Current Name: M. Vishnu (DOB: 25-05-2009) is henceforth changed to M. Vishnu Sai Reddy. Henceforth, they shall be known only by their new name for all official, military, and legal purposes.

**NAME CHANGE NOTICE**

(For Army Records Purpose)I, Army No. 4576906A, Ex-Havildar M. Narasimha Reddy, resident of Door No 10-52, Pedda Kothur, Murakam battu, Chittoor teb and Distt (A.P), do hereby notify that I have changed the name of my son as follows:Current Name: M. Vishesh (DOB: 25-05-2009) is henceforth changed to M. Vishesh Sai Reddy.Henceforth, they shall be known only by their new name for all official, military, and legal purposes.

# కోట పట్టణంలో ఆక్రమణలు తొలగించండి

## జాతర సందర్భంగా కోటలో ట్రాఫిక్ జామ్

**కోట, మేజర్‌న్యూస్:** కోట ఆర్ అండ్ బి మెయిన్ రోడ్డులో దివంగత నల్లపరెడ్డి గోపాల్‌రెడ్డి స్టాచ్యూ వద్ద నుంచి కోటమ్మ గుడి, కొక్కుపాడు వెళ్లే బైపాస్ రోడ్డుకు ఇరువైపుల ఆక్రమణలకు గురైంది. ఈ రోడ్డు రోజు రోజుకి రోడ్డు మూసుకుపోతుంది. గతంలో ఉన్న సచివాలయం కార్యదర్శి శ్రీనివాసులు ఆక్రమించుకున్న వారికి నోటీసులు ఇవ్వడం జరిగింది. అయినా అధికారులు ఎవరూ పట్టించుకోలేదు. ఆక్రమణలను తొలగించకపోతే భవిష్యత్తులో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది, తక్షణం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది స్పందించండి. ప్రస్తుతం తూర్పు కనుపూరు ముత్యాలమ్మ అమ్మవారి జాతర సందర్భంగా కోట పట్టణంలో ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుందని రెవెన్యూ, పోలీసులు, ఆర్ అండ్ బి అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. చిల్లకూరు మండలం తూర్పు కనుపూరు గ్రామంలో జరిగే జాతరకు వాకాడు, చిట్టమూరు సూళ్లూరుపేట, నాయుడుపేట తిరుపతి, శ్రీకాళహస్తి, ప్రాంతాల నుంచి కోటమీదుగానే జాతరకు వెళ్లే వాహనాలు వెళుతున్నాయి. నాలుగు రోజులు పాటు ఈ జాతర జరుగుతుంది. కోట మెయిన్ రోడ్డు మీదుగా బస్సులు ఆటోలు కార్లు ఇతర వాహనాలు రద్దీ ఎక్కువగా ఉంటుంది. ముందు జాగ్రత్త దృష్ట్యా ప్రమాదాలను నివారించేందుకు సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# అన్ని రంగాల్లో మహిళల ముందడుగు

**నగరి, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నగరి మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. వివిధ రంగాల్లో సేవలందిస్తున్న మహిళలను ఘనంగా సన్మానించారు. పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్న మహిళా అధికారులు అయిన ఆర్డీవో, ఎంపీడీవో, సీడీపీఓలను అలాగే పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న మహిళలను, హోం కంపోస్టింగ్‌లో ప్రతిభ కనబరిచిన మహిళలను, మహిళా సమాఖ్యలకు రుణాల మంజూరులో కీలక పాత్ర పోషిస్తున్న మహిళలను అభినందిస్తూ సన్మానించారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ మహిళలు నేడు ప్రతి రంగంలోనూ ముందంజలో ఉన్నారని తెలిపారు. పురుషులతో సమానంగా తమ ప్రతిభను చాటుతూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. మహిళల ఉన్నతికి ప్రతి ఒక్కరూ ప్రోత్సాహం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, డీఈ రవీంద్రా రెడ్డి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ పురుషోత్తం, మున్సిపల్ సిబ్బంది, మహిళా సమాఖ్య సిబ్బంది పాల్గొన్నారు.




# పేరూరు పంచాయతీలో అడ్డూ అదుపులేని తెలుగుతమ్ముళ్లు

(మొదటిపేజీ తరువాయి)

సర్వేనెంబర్ 165,2లో స్వచ్ఛ సంకల్పకు కేటాయించిన షెడ్డు పక్కన దాదాపుగా రెండు ఎకరాలు పైన కోట్ల రూపాయల పైన



పేరూరులో తెలుగు తమ్ముళ్లు కసం గడ్డ కాలువను పూడ్చివేసి నిర్మిస్తున్న రూములు

విలువ చేసే ప్రభుత్వ భూమిని తెలుగు తమ్ముళ్లు దర్జాగా కబ్జా చేసి చుట్టూ ప్రహరీగోడ నిర్మించి రెండు రూములను కూడా నిర్మించడం జరిగింది. దీనిపైన స్థానిక వీఆర్వోని వివరణ అడగ్గా ఇందులో ఒక నెంబర్ మాత్రం కొంతమేరకు పట్టా భూమి ఉందని, మిగతా స్థలం మొత్తం చెరువు కాలువ ప్రభుత్వ భూమికి సంబంధి ంచినదని అధికారుల దృష్టికి తీసుకెళ్లి దీనిపైన సమగ్ర సర్వే చేసి ఆక్రమణలను తొలగిస్తామన్నారు. ఆక్రమణలకు అడ్డా కసం గడ్డ.. అదే పేరూరు పంచాయతీలోని సర్వే నెంబర్ 488లో తెలుగు తమ్ముళ్లు దర్జాగా అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ఇంటి నిర్మాణాలు చేపట్టడం జరిగింది. గతంలో స్థానిక ప్రజలు కసింగడ్డ కాలువ పూడ్చివేయడంతో వర్షాకాలంలో ఇళ్లల్లోకి వీధుల్లోకి నీళ్లు వచ్చి అవస్తలు పడాల్సి వస్తుందని ఫిర్యాదు మేరకు అప్పుడు ఉన్నటువంటి ఎమ్మార్వో ఆక్రమణ నిర్మాణాలను కూల్చివేయడం కూడా జరిగింది. దీనిపైన వీఆర్వోను వివరణ అడగ్గా ఇది ప్రభుత్వ కాలువ భూమి దీనిపైన అధికారుల దృష్టికి తీసుకెళ్లి కూల్చి వేస్తామన్నారు.

పేరూరు చెరువు ఆక్రమణ జరిగిందని జనసేన నాయకులు వీడియో తీసి వాట్సప్ గ్రూపులో వైరల్ చేయడం జరిగింది. పేరూరు చెరువు ఆక్రమణపై సర్వే చేయమని ఇరిగేషన్ అధికారులు స్థానిక నాయకులు, పంచాయతీ సెక్రెటరీకి, వీఆర్‌ఓకి లెటర్ పెట్టిన ఇంత వరకు స్పందన లేదు. సి.మల్లవరంలో పెక్కీలను అడ్డుపెట్టుకొని అధికారం అండతో కట్టుకో. సి.మల్లవరం గ్రామపంచా యతీ గాంధీపురం సర్వేనెంబర్ 323 వద్ద స్థానిక తెలుగు తమ్ముళ్లు టిడిపి పార్టీకి చెందిన పెక్కీలను అడ్డుపెట్టుకొని, అధికారం అండతో, అధికారుల అండతో దర్జాగా ప్రభుత్వ స్థలంలో హైవేకి అనుకొని దాదాపుగా నాలుగు రూములు నిర్మించడం జరిగింది. దీనిపైన విఆర్‌ఓని వివరణ అడగ్గా అందుబాటులోకి రాలేదు. వీటిపైన కలెక్టర్, ఎమ్మెల్యే స్పందించి పేరూరు పంచాయతీ, సి.మల్లవరంలో జరిగిన భూకబ్జాలపై విచారణ చేపట్టి ఆక్రమణలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

## ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న

# నల్లపరెడ్డి వినోద్‌కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులు

**కోట, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం కనుపూరు ముత్యాలమ్మ తల్లి జాతర మహోత్సవాలను పురస్కరించుకుని బుధవారం సాయంత్రం కోట మాజీ ఎంపీపీ, టీడీపీ సీనియర్ నాయకులు నల్లపరెడ్డి వినోద్‌కుమార్ రెడ్డి, ఆయన సతీమణి హిమబిందు, తల్లి గీతమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వినోద్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.నవీన్ సాంప్రదాయబద్ధంగా సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆలయ మర్యాదల ప్రకారం వారికి అమ్మవారి దర్శనం కల్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు వినోద్ కుమార్ రెడ్డికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినోద్ కుమార్ రెడ్డిని ఈఓ శాలువాతో ఘనంగా సత్కరించారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. దర్శనం అనంతరం వినోద్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ సహకారంతో దేవస్థానం ఛైర్మన్ చిల్లకూరు దశరధరామిరెడ్డి, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అద్భుతమైన ఏర్పాట్లు చేసారని, ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్నీ రకాల వసతులు న్నాయని, ఆలయ అధికారులు పర్యవేక్షణ చాలా బాగుందని కొనియాడారు. అమ్మవారి దర్శనం అత్యంత ప్రశాంతంగా జరిగిందని, అమ్మవారి దీవెనలతో అందరికీ శుభం కలగాలని ఆయన ఆకాంక్షించారు.



## త్రోబాల్ అసోసియేషన్‌కు క్రీడా సామగ్రి పంపిణీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** డాలర్స్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉమ్మడి చిత్తూరు జిల్లా త్రోబాల్ అసోసియేషన్‌కు బుధవారం తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. క్రీడల పట్ల మక్కువతో ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో తన ఉదారతను చాటుకున్నారు. జిల్లా త్రోబాల్ అసోసియేషన్ కార్యదర్శి చీనేపల్లి కిరణ్ కుమార్, అధ్యక్షులు డాక్టర్ ఎ.వి.కిరణ్ కుమార్‌కు దివాకర్ రెడ్డి స్వయంగా కిట్లను అందజేశారు. ఆర్థికంగా వెనుకబడినప్పటికీ, క్రీడల్లో రాణించే ప్రతిభావంతులైన క్రీడాకారులకు డాలర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని డాలర్స్ దివాకర్ రెడ్డి తెలిపారు. జిల్లాలో త్రోబాల్ క్రీడను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు తమకు సహకరించినందుకు అసోసియేషన్ ప్రతినిధులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## స్వచ్ఛ సర్వేక్షన్‌లో తిరుపతిని ప్రథమ స్థానంలో నిలుపుదాం - కమిషనర్




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** స్వచ్ఛ సర్వేక్షన్ పోటీల్లో తిరుపతిని మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. స్వచ్ఛంధ్ర కార్పొరేషన్, ఆధ్వర్యంలో బుధవారం కచ్చపి ఆడిటోరియంలో ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ గవర్నెన్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్వర్ణ వార్డు కార్యదర్శులు, మెప్మా సభ్యులకు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ తిరుపతి నగరం స్వచ్ఛ సర్వేక్షన్ 2026 లో ప్రథమ స్థానంలో నిలిచేందుకు ప్రజలు, అధికారులు, సిబ్బంది అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. గత ఏడాది చేసిన తప్పులు పునరావృతం కాకుండా అందరూ సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. చెత్తను వేరు చేయడం, తరలింపు, ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం, పలు ప్రాంతాలను సుందరీకరణ చేయడంలో వెనుకబడ్డామన్నారు. ముఖ్యంగా చెత్త సేకరణకు వెళ్లే వారు ప్రజలతో మర్యాదపూర్వకంగా మెలగాలని తెలిపారు. పారిశుద్ధ్యం, సుందరీకరణ, మరుగుదొడ్ల నిర్వహణ, డ్రైనేజి శుభ్రం చేయడం వంటివి బాగా చేయాలన్నారు. ఈ సంవత్సరం ఉత్తమ స్థానం సాధించేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ శిక్షకులు శ్రీనివాస్, స్వర్ణ వార్డు కార్యదర్శులు, మెప్మా సిబ్బంది, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, పాల్గొన్నారు.



## తిరుపతి గంగమ్మకు ప్రత్యేక పూజలు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు మున్సిపల్ పరిధిలోని గంటావూరు బీసీకాలనీ నందు వెలసిన తిరుపతి గంగమ్మకు సోమవారం దేవాలయం చైర్మన్, డాక్టర్ మురుగన్ ఆధ్వర్యంలో పౌర్ణమి పూజలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అమ్మవారి ఆలయంలో ఉదయం అభిషేకం అనంతరం పూజలు నిర్వహించారు. ఉదయం 11గంటలకు ఆలయ ధర్మకర్త, ఆలయ చైర్మన్ సేవారత్న స్వర్ణ నంది అవార్డు గ్రహీత డాక్టర్ మురుగన్, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. అలాగే సాయంత్రం 4గంటలకు వన్నియకుల క్షత్రియ కోఆపరేటివ్ ఫైనాన్స్ స్టేట్ చైర్మన్ డాక్టర్ సి.ఆర్.రాజన్ ఆలయం వద్దకు రాగానే అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయనకు చైర్మన్ ఘనస్వాగతం పలికి పూల మాలలు వేసి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం జ్వాలాదీప ప్రజ్వలన, అమ్మవారికి ఊంజల్ సేవ నిర్వహించి భక్తులకు అమ్మవారిని దర్శనం దర్శించుకున్నారు. వేలాదిమంది భక్తులు పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం టిడిపి నాయకులకు ఆలయ చైర్మన్ డాక్టర్ మురుగన్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.



## గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించిన డిఎంహెచ్‌ఓ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**



జిల్లా వైద్యారోగ్యశాఖ పరిధిలోని ప్రకాశం రోడ్డు-1 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈరోజు గర్భాశయ మొక్క క్యాన్సర్ నివారణకు హెచ్‌పివి టీకా కార్యక్రమాన్ని డాక్టర్ వి బాలకృష్ణ నాయక్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి చేతుల మీదుగా ప్రారంభించబడినది. గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్‌కు చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ చేపట్టిందని, అలాగే 14 ఏళ్ల వయసున్న అమ్మాయిలకు హెచ్పీవీ వైరస్ సోక కుండా ముందస్తు వ్యాక్సినేషన్ వేసేందుకు నేటి నుంచి ఏర్పాట్లు చేసిందని, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్యంద్రాలోనూ అలాగే పట్టణ ఆరోగ్యంద్రాలోనూ వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లాలోని వైద్య సిబ్బంది అందరూ కూడా వారి పరిధిలో ఉన్నటు వంటి 14 సంవత్సరంలో బాలికలు అందరికీ కూడా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ తర్వాత ఈ వ్యాక్సిన్ వేయాలని ఏరోజుకారోజు జిల్లా కార్యాలయానికి రిపోర్ట్సను పంపాలని డాక్టర్ వి.బాలకృష్ణ నాయక్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తెలిపారు. మహిళల జీవితాలను ఛిన్నాభిన్నం చేసే క్యాన్సర్లలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ముందు వరసలో ఉంటుందిని, ఈవ్యాధి బారిన పడకుండా జిల్లాలో ఇప్పటికే గుర్తించిన 14455 మంది 14 సంవత్సరముల బాలికలశీదరికీ గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణకు (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకా అందించటం జరుగుతుందని డాక్టర్ శాంత కుమారి జిల్లా ఇమినైజేషన్ అధికారి తెలియజేసినారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సిబ్బంది పాల్గొన్నారు.

## ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వము రైతుల సంక్షేమ ప్రభుత్వమని, రైతుల సమస్యల పరిశీలించేందుకు అనేక కార్యక్రమాలను చేపట్టి విజయవంతంగా పూర్తి చేశామని చంద్రగిరి ఎమ్మెల్యే నాని పేర్కొన్నారు. చంద్రగిరి మండలం కందులవారిపల్లి గ్రామాలలో బుధవారం రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాని రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం అని, అధికారం చేపట్టిన రోజు తొలి సంతకం ల్యాండ్ టైటిల్ ఆక్ట్ రద్దుపై చేసిన ఘనత మన కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గత ఐదు సంవత్సరాలలో రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిన ఘనత గత వైసిపి పాలకులకు దక్కుతుందన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రిసర్వే పేరుతో రెవెన్యూ శాఖలో భారీగా అవకతవకలు జరిగాయి. పట్టాదారు పాసుపుస్తకాలపై మాజీ సీఎం ఫోటో ముద్రించి పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. వైసిపి ప్రభుత్వంలో భూరక్ష పథకం కింద భూముల రీసర్వే కోసం సర్వే రాళ్లుకు సుమారు 600 కోట్లు ఖర్చు పెట్టడంతో పాటు ఆ రాళ్లపై మాజీ సీఎం ఫోటోతో పాటు లోగోలు ముద్రించడం జరిగిందని ఎమ్మెల్యేగా తెలిపారు. ఎన్నికల సమయంలో మంత్రి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో 70% భూ సమస్యలు ఆయన దృష్టికి రైతులు తీసుకొచ్చారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మీ భూమి పై మీకు సర్వ హక్కులు కల్పించే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. దానిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ శాఖలో రీసర్వేలో నిర్వహించడం జరిగింది. చంద్రగిరి మండలం కందులవారిపల్లి పంచాయతీలో నిర్వహించిన రీ సర్వే పూర్తి చేసి 218 మందికి రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని చెప్పారు. రైతులు రీ సర్వేకు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. రైతులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ దీంతో పాటు ఎమ్మెల్యే పులివర్తి నానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, మండలస్థాయి అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.







## విద్యారంగ అభివృద్ధికి టీటీడీ పెద్దపీట

(మొదటిపేజీ తరువాయి)

**మెరుగైన సౌకర్యాలు కల్పనకు నిధులు...** గతంలో టీటీడీ విద్యాశాఖలో జీతాలు మినహా 2021--22కి రూ.24.37 కోట్లు, 2022-23కి రూ.39.04 కోట్లు, 2023-24కి రూ.33.08 కోట్లు, 2024-25కి రూ.25.99 కోట్లు, 2025-26కి రూ.13.08 కోట్లు నిధులు కేటాయించారు. ఈ నిధులతో భవనాల నిర్మాణం, మౌలిక వసతుల అభివృద్ధి తదితర పనులు చేపట్టారు. ఈ ఏడాది 2026 2027 ఆర్థిక సంవత్సరానికి ఎస్వీ విద్యాదాన ట్రస్టు, టిటిడి మంచి విద్యాసంస్థలను మెరుగైన సౌకర్యాలు కల్పనకు రూ.118.89 కోట్లు కేటాయించారు. టిటిడి విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఇటీవల సీఎం చంద్రబాబు సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో టీటీడీ విద్యాసంస్థల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు రూ.118.89 కోట్ల భారీ ఎత్తున నిధులు కేటాయించారు. ఇందులో అదనపు తరగతి గదులు, అదనపు వసతి గదుల నిర్మాణం, పాఠశాలలు, కళాశాలలో పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.



**విద్యార్థుల సమగ్రాభివృద్ధికి...** విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి స్పోర్ట్స్, సాంస్కృతిక, సహ పాఠ్య కార్యకలాపాలు, టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యే విద్యార్థుల కోసం ఐఐటీ, నీట్, సీఏ, క్లాట్ తరహా కోర్సులు, స్కిల్ డెవలప్‌మెంట్, జాబ్ ఓరియెంటెడ్, వృత్తి ఆధారిత కోర్సులను అందుబాటులోకి తీసుకురానున్నారు.

**సాంకేతిక బోధనకు పెద్దపేట...** అత్యాధునిక సాంకేతిక బోధనకు పెద్దపీట వేస్తూ డిజిటల్ క్లాస్‌రూమ్స్, కంప్యూటర్లు, స్మార్ట్ ప్యానల్ బోర్డులు, కంప్యూటర్ ల్యాబ్‌లు, వర్చువల్ కాన్ఫరెన్స్ సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు. అలాగే పాఠశాలలు, కళాశాలలలో ఆధునిక సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, మొబైల్ మెడికల్ యూనిట్ సేవలు అందించడం వంటి చర్యలు చేపట్టనున్నారు. ప్రత్యేకంగా మహిళ విద్యాసంస్థలు ఎస్పిడబ్ల్యు జూనియర్, ఎస్పి డబ్ల్యూ డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినులకు వైద్య సేవలు అందించేందుకు అవసరమైన వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. టిటిడి విద్యాశాఖకు అత్యధిక సౌకర్యాలతో అభివృద్ధి చేసేందుకు టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడు, ఈవో ఎం.రవిచంద్ర, జేఈఓ డాక్టర్ శరత్ పర్యవేక్షణలో ప్రణాళికలను రూపొందిస్తున్నారు.

## మీ ఇంట్లో పిల్లలకు ఇలాగే వండి పెడతారా..!?

**గురుకుల పాఠశాల నిర్వాహకులపై రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబర్ లక్ష్మీరెడ్డి తీవ్ర ఆగ్రహం**

**నాయుడుపేట, పెళ్లకూరు మండలాల్లో ఆకస్మిక తనిఖీలు**

**అంగన్వాడీ టీచర్, సూపర్‌వైజర్‌కు షోకాజ్ నోటీసులు..**

**గరుడ ప్రాజెక్ట్‌కు నోటీసు**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మీ ఇంట్లో పిల్లలకు ఇలాగే వండి పెడతారా అంటూ రాష్ట్ర ఫుడ్‌కమిషన్ మెంబర్ ఈ.లక్ష్మీరెడ్డి నాయుడుపేటలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాలుర గురుకుల నిర్వాహకులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి నాయుడుపేట, పెళ్లకూరు మండలాల్లోని అంగన్వాడీ కేంద్రాలు, ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. నాయుడుపేట బాలుర గురుకులంలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన లక్ష్మీరెడ్డి అక్కడి పరిస్థితులపై మండిపడ్డారు. మెనూ ప్రకారం వండిన పప్పు కూరలో పప్పు కంటే నీళ్లే ఎక్కువగా ఉండటం, వంకాయ తాలింపు అస్తవ్యస్తంగా ఉండటం చూసి అధికారులను నిలదీశారు. అంతకుముందు జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో సాంబార్‌ను రుచి చూసిన ఆయన, అందులో కూరగాయలు లేకపోవడాన్ని గుర్తించి వంట చేసే వారిని ప్రశ్నించారు. పెళ్లకూరు మండలం కప్పగుంట కండ్రిగ అంగన్వాడీ కేంద్రంలో టీచర్ లేకపోవడం, స్టాక్ రిజిస్టర్లు ఆమె ఇంటి వద్ద ఉండటాన్ని లక్ష్మీరెడ్డి సీరియస్ గా తీసుకున్నారు. దీనిపై విచారణ జరిపి టీచర్ తో పాటు సూపర్‌వైజర్‌కు కూడా షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఐసీడీఎస్ పీడీ వసంతభాయిని ఆదేశించారు. తాళ్వాయిపాడు కేంద్రంలో కోడిగుడ్ల బరువు తక్కువగా ఉండటం, స్టాంపులు లేకపోవడాన్ని గుర్తించి, గుడ్లు సరఫరా చేసే 'గరుడ ప్రాజెక్ట్'కు నోటీసులు ఇవ్వాలని సూచించారు. విద్యార్థులకు అందాల్సిన పౌష్టికాహారంలో రాజీ పడితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ తనిఖీల్లో జిల్లా సివిల్ సప్లైస్ అధికారి శేషాచలం రాజు, జిల్లా మేనేజర్ బి.బాలకృష్ణ, సివిల్ సప్లైస్ జిల్లా డీటీ జయరాజ్, ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు.



## మానసిక ఆరోగ్యం బలోపేతంపై అవగాహన



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీ ఆర్ట్స్ కళాశాల సైకాలజీ విభాగం ఆధ్వర్యంలో మైండ్ మ్యాటర్స్ ఎమోషనల్ స్కిల్స్ ద్వారా మానసిక ఆరోగ్యాన్ని బలోపేతం చేయడం అనే అంశంపై ఒక రోజు సింపోజియం కార్యక్రమానికి బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ వేణుగోపాలరెడ్డి, ఎస్వీయూ ప్రొఫెసర్లు బీఎస్ కుమార్ రెడ్డి, ఎల్కే రెడ్డి, చిత్తూరు అపోలో వర్సిటీ ప్రొఫెసర్ ఎస్ హాసీనా ముఖ్యఅతిథులుగా హాజరై విద్యార్థులకు జ్ఞాన సమూపార్జన, మానసిక ఆరోగ్యాన్ని బలోపేతం చేసుకునేందుకు సూచనలు, భావోద్వేగాల నిర్వహణ, భవిష్యత్తు ప్రణాళిక వంటి అంశాలపై సుదీర్ఘ ప్రసంగాలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ ఉమారాణి, అధ్యాపకులు డాక్టర్ సుధారాణి, డాక్టర్ భీమన్న, డాక్టర్ మల్లి కార్జునరావు, డాక్టర్ కిషన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అధిక ఫీజు వసూలు చేస్తే ఫిర్యాదు చేయండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ పరిధిలోని డిగ్రీ కళాశాలలో 4వ, 6వ సెమిస్టర్ పరీక్షలకు సంబంధించి యూనివర్సిటీ నిర్ణయించిన ఫీజుల కంటే ప్రైవేటు కళాశాలలు అధికంగా వసూలు చేసి విద్యార్థులను పీడిస్తున్నారని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఎస్ఎఫ్ఐ వర్సిటీల కోకన్వీనర్ అశోక్ మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని పలు ప్రైవేటు డిగ్రీ కళాశాల యాజమాన్యాలు రూ. 2 వేల వరకు అదనంగా విద్యార్థుల నుంచి పరీక్ష ఫీజు వసూలు చేస్తూ దండుకుంటున్నారని మండిపడ్డారు. వెంటనే సంబంధింత కళాశాలలపై వర్సిటీ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలు అధిక ఫీజు వసూలు చేస్తే యూనివర్సిటీ సీడీసీ డీన్ 9440012707 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు.

## పలు కోర్సులకు దరఖాస్తులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలోని ఇగ్నో స్టడీ సెంటర్లో పీజీ, యూజీ, డిప్లొమోతో పలు సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ వై మల్లి కార్జునరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఇగ్నో వెబ్ సైట్ ద్వారా ఈనెల 15లోపు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు కళాశాలలోని ఇగ్నో స్టడీ సెంటర్‌ను సంప్రదించాలని సూచించారు.

## ఇంటర్ పరీక్షకు 191మంది గైర్హాజరు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జిల్లా వ్యాప్తంగా 81 పరీక్షా కేంద్రాలలో బుధవారం జరిగిన ఇంటర్ సెకండ్ ఇయర్ కామర్స్ పేపర్-2, సోషియాలజీ పేపర్-2, ఫైనార్ట్స్, మ్యూజిక్ పేపర్-2 పరీక్షలకు 191 మంది గైర్హాజరైనట్లు ఆర్ఐఓ జి రాజశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో జనరల్ సబ్జెక్టులకు 3750మందికి గాను 3602 మంది, ఒకేషనల్ పరీక్షలకు 860మందికి గాను 817మంది హాజరయ్యారని తెలియజేశారు. పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నామని తెలిపారు. అలాగే గురువారం ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు కామర్స్ పేపర్-1, సోషియాలజీ పేపర్-1, ఫైనార్ట్స్, మ్యూజిక్ పేపర్-1 పరీక్షలు జరగనున్నాయని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నల్ల గంగమ్మ సేవలో వైసిపి నేత అంజూరు తారక శ్రీనివాసులు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని బహుదూర్ పేట వెలసిన శ్రీ నల్ల గంగమ్మ జాతర సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు నల్లగంగమ్మ ఆలయ కమిటీ చైర్మన్ కంట రమేష్ స్వాగతం పలికి ప్రత్యేక దర్శనాలు ఏర్పాటు చేశారు. అనంతరం అమ్మవారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి సురేష్ , కంటా ఉదయ్ కుమార్, శివ, గిరి, గుణ, జశ్వంత్, అంజూరు వెంకటేష్, సూరి, సుధీర్, సాయి, ఆజాద్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ ఫిర్యాదుపై డిఎల్పిఓ విచారణ



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు సూళ్లూరుపేట డివిజనల్ పంచాయతీ అధికారి బి. జాలి రెడ్డి విచారణ చేపట్టారు. వివరాల్లోకి వెళితే మండలంలోని నెలబల్లి పంచాయతీ పరిధిలోని అక్కగారిపేట గ్రామానికి తాగు నీటిమోటార్‌ను అవసరానికి మించి వాడకం వల్ల ఆ మోటార్ మరమ్మతులకు గురై గ్రామంలో తాగు నీటి సమస్య ఏర్పడుతుంది. దీంతో అదే గ్రామానికి చెందిన కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్ ( సివిల్ అండ్ హ్యూమన్ రైట్స్ )పెళ్లకూరు మండల ఇంచార్జి ఇలుపూరి పెంచలయ్య జనవరి 29 తేదీన కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. గ్రామంలో 24 గంటలు తాగు నీరు రావడంతో మోటార్ మరమ్మతుగు గురై చిన్న చిన్న రిపేర్ లకు 50 వేల నుండి 1 లక్ష రూపాయల వరకు పంచాయతీ నిధులు వాడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామంలో ఉన్న మోటార్ కు ఆటోమేటిక్ స్విచ్ ఆన్ అఫ్ టైమర్ ను ఏర్పాటు చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ విషమై సూళ్లూరుపేట డివిజనల్ పంచాయతీ అధికారి బి.జాలి రెడ్డి బుధవారం అక్కగారిపేట గ్రామానికి విచ్చేసి త్రాగు నీటి మోటార్ ను పరశీలించారు. గ్రీవెన్స్ లో అందిన ఫిర్యాదు మేరకు తక్షణమే చర్యలు తీసుకొని గ్రామంలో ఉన్న సమస్యను పరిష్కరిస్తామని ఏండార్స్ మెంట్ ద్వారా అర్జీదారికి తెలిపారు. అనంతరం చిల్లకూరు సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఆయన వెంట డిప్యూటీ ఎంపిడిఓ భూషణం,పంచాయతీ కార్యదర్శి జయకృష్ణ, శాంతి తదితరులు ఉన్నారు.

# వేసవిలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా

**-సోలార్ విద్యుత్ పై విస్తృత అవగాహన**
**-పిఎం-కుసుమ్,ఆర్డిఎస్ఎస్ పనులు వేగవంతం**
**-వినియోగదారుల సేవల్లో అలసత్వం వద్దు**
**-సిఎండి శివశంకర్ లోతేటి**



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** వేసవిలో విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తు సరఫరా చేయాలనే లక్ష్యంతో అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి కోరారు. తిరుపతిలోని ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో బుధవారం సంస్థ పరిధిలో చీఫ్ ఇంజనీర్ స్థాయి నుంచి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్థాయి వరకు హాజరైన అధికారులతో సిఎండి శివశంకర్ లోతేటి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి దృష్ట్యా పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్ ను దృష్టిలో ఉంచుకుని వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరాతోపాటు మెరుగైన, సత్వర సేవలను అందించడం ద్వారా వినియోగదారుల నుంచి మన్ననలు పొందాలని సూచించారు. విద్యుత్ సరఫరా తీరుపై సర్కిల్, డివిజన్, సబ్ డివిజన్, సెక్షన్ స్థాయిల్లో సంబంధిత అధికారులు నిరంతరం సమీక్షిస్తూ,అంతరాయాలను పూర్తిస్థాయిలో నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ వినియోగదారులకు సంతృప్తికరమైన సేవలందించాలని కోరారు. వినియోగదారుల సేవల్లో అలసత్వాన్ని దరి చేరనీయవద్దని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది పనితీరుపై ఫిర్యాదులు అందుతున్నాయని,సిబ్బంది పనితీరు మరింత మెరుగుపడాల్సిన అవసరం వుందన్నారు. సంస్థ పరిధిలో అధికారులు, సిబ్బందిపై ఫిర్యాదులు అందినట్లయితే సంబంధిత అధికారులు, సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. సంస్థ పరిధిలో పిఎం-సూర్యఘర్ పథకం కింద రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సోలార్ విద్యుత్ వినియోగంపై వినియోగదారుల్లో విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్(ప్రాజెక్ట్స్ అండ్ఐటి) పి.అయూబ్ ఖాన్, డైరెక్టర్(టెక్నికల్ అండ్ హెచ్ఆర్ డి) కె.గురవయ్య, డైరెక్టర్/ ఫైనాన్స్ (ఎఫ్ఎసి) కె.రామమోహన రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు జె.రమణా దేవి,కె.ఆది శేషయ్య,ఎం.కృష్ణా రెడ్డి,ఎం.ఉమాపతి, కె.సంపత్ కుమార్, సిహెచ్ రామచంద్ర రావు, ఎం.మురళీ కుమార్,జనరల్ మేనేజర్లు/సూపరింటెండింగ్ ఇంజనీర్లు మురళీధర్,విజయన్, చక్రపాణి,భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు,జగదీష్, తిరుమల రావు, సుబ్బారావు,రవి కుమార్, హేమలత, రమణ, ఇస్మాయిల్ అహ్మద్, శేషాద్రి శేఖర్, ప్రదీప్ కుమార్, సుధాకర్, రాఘవేంద్రం, చంద్రశేఖర్ రావు, సోమశేఖర్ రెడ్డి మోజెస్ లతో పాటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు తదితరులు అధికారులు పాల్గొన్నారు.

## మాంబట్టు హైస్కూల్‌లో విద్యార్థులకు స్కూల్ కిట్లు పంపిణీ



**తడ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మాంబట్టు హైస్కూల్‌లో కామిరెడ్డి దశరథ రామిరెడ్డి జ్ఞాపకార్థంగా విద్యార్థులకు స్కూల్ కిట్లు పంపిణీ చేశారు. హైస్కూల్‌లో చదువుతున్న 151 మంది విద్యార్థులకు జామెట్రీ బాక్సులు, నోట్‌బుక్స్, పెన్లు, ప్యాడ్స్ పంపిణీ చేశారు. ముఖ్యంగా టెన్త్ క్లాస్ విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందజేశారు. అదేవిధంగా పంచాయతీ పరిధిలోని ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థుల కోసం మొత్తం 150 వాటర్ బాటిల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో వేనాటి రాజారెడ్డి, వేనాటి జనార్ధన్ రెడ్డి, కామిరెడ్డి రమణారెడ్డి (ఎన్ఆర్ఐ), కామిరెడ్డి మౌలి రెడ్డి, మోహన్ రావు, అంకయ్య, కోటయ్య, పెదరాయుడు, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## కడా స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ఉచిత నైపుణ్య శిక్షణ

**– నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో 73 రోజుల శిక్షణ : కడా పిడి వికాస్ మరమ్మత్**



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పరిసర ప్రాంతాల యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో కడా స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక నైపుణ్య శిక్షణ కార్యక్రమం ప్రారంభించనున్నట్టు కడ పిడి వికాస్ మరమ్మత్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం మొత్తం 73 రోజులపాటు కొనసాగుతుందని, శిక్షణలో పాల్గొనే యువతకు ఎన్ ఎస్ డి సి ద్వారా సర్టిఫికేట్ అందజేయబడుతుందని, శిక్షణ పూర్తిచేసిన వారికి 100 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సంస్థ చర్యలు తీసుకుంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా విద్యార్థులకు ఆన్ జాబ్ ట్రైనింగ్, అలాగే జాబ్ ఓరియెంటెడ్ స్కిల్స్, పర్సనల్ స్కిల్స్, ప్రెసెంటేషన్ స్కిల్స్, మానేజ్మెంట్ స్కిల్స్ వంటి అంశాల్లో ప్రత్యేక శిక్షణ అందించనున్నామన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సోలార్ డొమెస్టిక్ ప్రొడక్ట్ అసెంబ్లర్, క్లౌడ్ అప్లికేషన్ డెవలపర్, వెబ్ డెవలపర్, ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ ప్రాక్టిషనర్, ఎలక్ట్రానిక్ హార్డ్‌వేర్ అసెంబ్లీ ఆపరేటర్ వంటి రంగాలలో శిక్షణ అందించబడుతుందన్నారు. శిక్షణ పొందిన వారికి కుప్పం పరిసర ప్రాంతాలకు చెందిన దాదాపు 20 కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ శిక్షణలో చేర దలచిన అభ్యర్థులు ఆధార్ కార్డ్‌తో కుప్పం ఎరియా డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం తనుజ (63019 94961), రాజ్ (7013701423), జ్యోతి (96035 43211) లను సంప్రదించవచ్చని తెలిపారు.

## ప్రజ్ఞ స్కూల్‌లో సోర్స్ సెగ్రిగేషన్‌పై అవగాహన

**– మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు**



**కుప్పం, మేజర్‌న్యూస్ :** పరిశుభ్రమైన పట్టణ నిర్మాణం కోసం ప్రతి ఇంటి నుంచి చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి ఇవ్వడం ఎంతో ముఖ్యమని కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలో సోర్స్ సెగ్రి గేషన్‌పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు మున్సిపల్ సిబ్బంది ప్రతి రోజూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నేప థ్యంలో బుధవారం కుప్పం పట్టణంలోని ప్రగ్నా స్కూల్‌లో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ విద్యార్థులకు చెత్త నిర్వహణ ప్రాముఖ్యత, తడి చెత్త (ఆహార అవశేషాలు, కూరగాయల తొక్కలు వంటి పదా ర్థాలు), పొడి చెత్త (ప్లాస్టిక్, కాగితం, లోహ పదార్థాలు) మధ్య తేడా గురించి వివరంగా తెలియజేశారు. ఇంటి వద్ద నుంచే చెత్తను వేరు చేయడం వల్ల చెత్తను సక్రమంగా శుద్ధి చేయడం సులభమవుతుందని, దీనివల్ల పర్యావరణ కాలుష్యం తగ్గి పరిశుభ్రత పెరుగుతుందని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయం సిబ్బంది ప్రజలకు అందుబాటు ఉండాలి

**-ఎంపీడీవో ఏపీఆర్‌కుమార్**



**శాంతిపురం మేజర్‌న్యూస్:** మండలములోని సచివాలయ (స్వర్ణగ్రామం) సిబ్బంది కార్యాలయ పనివేళలు ఉదయం 10.30 గం,,ల నుండి సా యంకాలం 5 గం.ల వరకు ఖచ్చితంగా అందుబాటులో వుండి ప్రజలకు వివిధ రకాల సర్వీసులు అందించాలని ఎంపీడీఓ ఏపీఆర్ కుమార్ ఆదేశించారు. మండలంలోని అనికెర మఠం సచివాలయాలను (స్వర్ణగ్రామం) అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంధర్భముగా ఎంపీడీఓ మాట్లాడుతూ సచివాలయ(స్వర్ణగ్రామం) సిబ్బంది పనివేళలో అందుబాటులో లేకపోతే చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొంతమంది సిబ్బంది వివిధ కారణాలతో గైర్హాజరు అవుతున్నారని అట్టి వారిపై చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ తెలిపారు. సచివాలయ (స్వర్ణగ్రామం) సిబ్బంది పేరు ఫోన్ నెంబర్లు సచివాలయం బయట నోటీసు బోర్డులో వుంచుతామని తెలిపారు. ప్రజలు దీనిని గమనించి సంభందిత సిబ్బందిని సంప్రదించాలని ఎంపీడీఓ తెలిపారు. బుధవారం (11.03.2026) వ తేదీ సుమారు 16 మంది గైర్హాజరయ్యారని వీరికి షోకాజు నోటీసులు జారీచేశామని, సరైన కారణం లేనిచో తదుపరి చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ తెలిపారు.

## భారతదేశం సంస్కృతికి పుట్టినిల్లు : ఎమ్మెల్యే గురజాల



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** భారతదేశ సంస్కృతికి, నైతిక విలువలకు పుట్టినిల్లుని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పేర్కొన్నారు. బుధవారం విశ్వహిందూ పరిషత్ - విద్యా వికాస సమితి నైతిక శిక్ష విభాగం అధ్వర్యంలో గిరింపేట శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారతదేశం నైతిక, సంస్కృతిక విలువలకు పుట్టినిల్లు అని, నేటి తరం విద్యార్థులు నైతిక విలువలను అలవర్చుకొని, తల్లిదండ్రులను గౌరవిస్తూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. రామాయణం అంశంపై నిర్వహించిన పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన వివిధ పాఠశాల విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. కార్యక్రమంలో చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, వీహేచ్పీ, భాజాపా, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 15 నుంచి ఫిజికల్ ఎడ్యుకేషన్ పరీక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీయూ పరిధిలో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగానికి సంబంధించిన ఎంపీఈడీ, బీపీఈడీ, డిపీఈడీ కోర్సులకు సంబంధించి నాల్గవ సెమిస్టర్ పరీక్షలు ఏప్రిల్ 15 నుంచి 18వ తేదీవరకు నిర్వహించనున్నట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేష్ డాక్టర్ రాజామాణిక్యం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు పరీక్ష ఫీజును గురువారం నుంచి ఈనెల 25వ తేదీలోపు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ మేరకు షెడ్యూల్ బుధవారం అన్ని కళాశాలలకు పంపినట్లు తెలియజేశారు.

## త్రిమూర్తుల కల్యాణోత్సవం పోస్టర్లు ఆవిష్కరణ



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని బ్రాహ్మణపల్లి సమీపంలో వెలసి ఉన్న శ్రీ స్వయంభు సిద్దేశ్వర స్వామి ఆలయంలో ఏప్రిల్ 1న త్రిమూర్తుల కల్యాణోత్సవం జరగనున్నట్లు ఆలయ ధర్మకర్త భట్టే చాణిక్య ప్రతాప్ తెలిపారు. ఏకవీర ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. త్రిమూర్తులు కళ్యాణోత్సవం పోస్టర్లను ప్రతాప్ స్వామీజీ చే ఆవిష్కరించారు.

## ఘనంగా నగర మేయర్ ఎస్ అముధ జన్మదిన వేడుకలు



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నగర మేయర్ అముధ జన్మదిన వేడుకలు నగరం లోని స్థానిక మున్సిపల్ కార్యాలయం లో మునిసిపల్ కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొని నగర మేయర్ ఎస్ అముదకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయస్థాయి మెరిట్ స్కాలర్షిప్‌కు ఎంపికైన కేడీసీ విద్యార్థినులు



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం డిగ్రీ కళాశాలలో సెకండ్ ఇయర్ బిసిఏ చదువుతున్న కె.అఫ్రీన్‌తాజ్, బిబిఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎం. సింధు ఏఐసిటిఇ సరస్వతి మెరిట్ స్కాలర్షిప్‌కు ఎంపికైనట్టు కళాశాల వైస్ చైర్మన్ యం. సాగర్ రాజు తెలిపారు. ఎంపికైన విద్యార్థినులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డి. సుధారాణి అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతతో అనారోగ్యం దూరం



**గూడూరు, మేజర్‌న్యూస్:** పరిశుభ్రతతో కూడిన పరిసరాలు ఆరోగ్యకరమైన పద్దతులతో ఆరోగ్యం బాగుంటుందని సూపర్‌వైజర్ రేనుక తెలిపారు. అంగన్‌వాడి పాఠశాలల్లో పరిశభ్రత పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ తెలిపారు. బుధవారం ఉదయం కార్యక్రమంలో భాగంగా గూడూరు ప్రాజెక్టు పరిధిలోని చిల్లకూరు వడ్డిపాళెం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులను సమావేశపరిచి పరిశుభ్రత మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ మాట్లాడుతూ శుభ్రత మన బాధ్యత - ఆరోగ్యం మన హక్కు. అనే నినాదంతో ప్రతి ఒక్కరూ తమ ఇంటిని, పరిసరాలను శుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చున్నారు. కూరగాయలు, ఆకుకూరలు, శుభ్రం చేసుకోవాలని, నిల్వ ఉంచిన ఆహారపదార్థాలు, తినకూడదన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త పెంచలమ్మ, ఆశ కార్యకర్త , సహాయకురాలు విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



**విజయపురం మేజర్‌న్యూస్ :** మండలంలోని ఇల్లత్తూరుబి కనకమ్మ సత్రం రోడ్డు జంబాడకు వెళ్లే రోడ్డుకు బుధవారం ఎమ్మెస్ ఎం ఈ డైరెక్టర్ చిన్నబాబు, ఎంపీపీ లక్ష్మీపతి రాజు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీపతి రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత క్రమంగా హామీలను నెరవేరేస్తున్నదని, నియోజవర్గంలో ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ కృషితో గ్రామీణ రోడ్డుకు మోక్షం లభిస్తుందన్నారు. అనంతరం శ్రీహరిపురం, గాండ్ల కండ్రి గ, చెంగమ నాయుడు నాయుడు కండ్రిగ, కోసలనగరంలో జరుగుతున్న రోడ్డు పనులను, ఇల్లత్తూర్ లో పాఠశాల ప్రహరీ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రమేష్ రాజు, సింగిల్ విండో అధ్యక్షులు బాబు యాదవ్, చిత్తూరు పార్లమెంటు అధికార ప్రతినిధి ముని భాస్కర్ రాజు, బాలసుబ్రమణ్యం రాజు, దశరథ రాజు, చంద్రశేఖర్ రాజు, రవి రాజు, సమరసింహారెడ్డి, శేఖర్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### - జిల్లా న్యాయ సేవా సంస్థ సెక్రటరీ భారతి



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవా సంస్థ సెక్రటరీ భారతి పేర్కొన్నారు. బుధవారం నగరం లోని స్థానిక పీవీకేఎన్ ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ జీవన జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమలో జిల్లా న్యాయ సేవా సంస్థ సెక్రటరీ భారతి మాట్లాడుతూ సమాజంలో యువత బాధ్యతాయుతంగా వ్యవహరించేందుకు, చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు వివిధ రకాల నేరాల నుంచి దూరంగా ఉండేందుకు విద్యార్థులకు మార్గదర్శనం చేయడంతో పాటు ప్రతి పౌరుడు సమసంజ నిర్మాణం కోసం ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు.ప్రతి ఒక్కరు చట్టాల పై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.పోలీసు శాఖకు చెందిన సీఐలు మాట్లాడుతూ విద్యార్థులకు ముఖ్యంగా పోక్సో చట్టం గురించి వివరంగా తెలియజేస్తూ, చిన్నారులపై జరిగే లైంగిక నేరాలను అరికట్టేందుకు ఈ చట్టం ఎంత ముఖ్యమో వివరించారు. విద్యార్థులు చట్టాలపై సరైన అవగాహన కలిగి ఉండటం ద్వారా తమను తాము మరియు ఇతరులను రక్షించగలరని తెలిపారు. అపరిచితులతో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని, అనుమానాస్పద సందేశాలు లేదా లింకులు వచ్చినప్పుడు వెంటనే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాలు, ఫేక్ ప్రొఫైళు ్లు, ఆన్‌లైన్ బ్లాక్‌మెయిల్ వంటి ఘటనల గురించి విద్యార్థులకు ఉదాహరణలతో వివరించారు.మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తుందని, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని పోలీసు అధికారులు హెచ్చరించారు. మత్తు పదార్థాల వాడకం ఆరోగ్యానికి మాత్రమే కాకుండా కుటుంబాలకు సమాజానికి కూడా నష్టాన్ని కలిగిస్తుందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే వివిధ హెల్ప్‌లైన్ నంబర్ల గురించి కూడా విద్యార్థులకు వివరించారు. ఏదైనా అనుమానాస్పద ఘటనలు గమనించినప్పుడు లేదా సహాయం అవసరమైనప్పుడు పోలీసులకు సమాచారం అందించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ యూనిట్ సిబ్బంది మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు చట్టాలపై అవగాహన పెంపొందించడమే కాకుండా సమాజంలో భద్రతా భావాన్ని పెంచే దిశగా ముఖ్యమైన సందేశాలు అందించబడ్డాయి. విద్యార్థులు ఈ అవగాహన కార్యక్రమం ద్వారా పొందిన సమాచారాన్ని తమ జీవితంలో అమలు చేసుకోవాలని, చట్టాలను గౌరవిస్తూ సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో పీవికెఎన్ వైస్ ప్రిన్సి పాల్ డా.పి.నాగేంద్ర, లెక్చరర్ నవనీత లెక్చరర్ సీఐలు మహేశ్వ రరావు, ఉమామహేశ్వరరావు, శ్రీనివాసులు, డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ నిర్మల, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ డా. సుబ్రహ్మణ్యం, వన్‌స్టాప్ సెంటర్ అడ్మిన్ చందురాణి, ఏఎస్ఐ శ్యామలమ్మ, లీగల్ ఆఫీసర్ ఎస్. నఫీషా బాను, కళాశాల లెక్చరర్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విలువ ఆధారిత ఉత్పత్తులపై దృష్టి సారించాలి

### -ముగిసిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** విలువ ఆధారిత ఉత్పత్తులపై దృష్టి సారించి, వాటిని మార్కెటింగ్ ద్వారా రెట్టింపు ఆదాయం సమకూర్చుకునేందుకు రైతులకు దోహదపడుతుందని ఎస్వి వెటర్నరీ యూనివర్సిటీ ఎక్స్ టెన్షన్ డైరెక్టర్ బి.శోభామణి తెలిపారు. విలువ ఆధారిత మాంస ఉత్పత్తుల తయారీ మార్కెటింగ్ ద్వారా రైతులకు ఆదాయాన్ని రెట్టింపు చేయడం అనే అంశంపై మూడు రోజులు పాటు నిర్వహించిన సదస్సు బుధవారంతో ముగిసింది. వెటర్నరీ సైన్స్ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి జగపతిరామయ్య అధ్యక్షతన నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై సాసేజెస్, నగెట్స్, ప్యాటీస్, కబాబ్స్, పికిల్స్, అలాగే రెడీ-టు-కుక్ రెడీ-టు-ఈట్ మాంస ఉత్పత్తుల తయారీ రైతులు, గ్రామీణ యువత చిన్న స్థాయి వ్యాపారవేత్తలకు మంచి వ్యాపార అవకాశాలను అందిస్తుందన్నారు. రైతులు ఆదాయాన్ని మరింత పెంచాలని లక్ష్యంతో మాంస ఉత్పత్తులలో విలువ ఆధారిత తయారీ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పశుసంవర్ధ ఉత్పత్తుల సాంకేతిక విభాగాన్ని అభినందించారు. డా.పి.జగపతిరామయ్య మాట్లాడుతూ విలువ ఆధారిత మాంస ఉత్పత్తుల తయారీకి సంబంధించిన వివిధ అంశాలపై సమగ్ర జ్ఞానం ప్రాయోగిక అనుభవాన్ని అందించేందుకు ఈ శిక్షణా కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. పశుసంపద ఉత్పత్తుల సాంకేతిక విభాగాధిపతి, డైరెక్టర్ డా.జి.విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమ లక్ష్యాలు ఫలితాలను వివరించారు. అనంతరం శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న వారికి అతిధులచే ధ్రువపత్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డా. కె.సుధీర్, డా.జెడ్.నవీన్, డా.వై.రవీంద్ర రెడ్డి, డా.బి.రాంబాబు నాయక్, డా.బి.రంగమ్మ, విభాగ అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, సిబ్బంది శిక్షణార్థులు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు ఉన్నత లక్ష్య సాధనతో విద్యను అభ్యసించి తాము ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఆ స్కూల్ పూర్వ విద్యార్థి, డాక్టర్ అలేఖ్య ఆకాంక్షించారు. ఎయిర్ బైపాస్ రోడ్డు న్యూబాలాజీ కాలనీలోని భాష్యం బృహస్పతి క్యాంపస్లో జోనల్ ఇన్చార్జి ఎల్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో బుధవారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై విద్య చాలా గొప్పదని, తాను ఒకప్పుడు భాష్యం పాఠశాల విద్యార్థిని, ఇందులో చదివి ఈ స్థాయికి చేరుకున్నానని గుర్తు చేశారు. క్రమశిక్షణ విలువలతో విద్యను పొంది నేడు ఇదే పాఠశాలకు అతిథిగా రావడం గర్వకారణంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ చక్కగా చదువుకొని ఉన్నత విద్య అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ తగినంత నిద్రపోవాలని సూచించారు. విద్య నేర్పిన గురువును గౌరవిస్తూ సమాజానికి సేవకులుగా నిలవాలని కోరారు. అనంతరం యూకేజీ నుంచి 5వ తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్ఈవో బిందుమాధవి, ప్రధానోపాధ్యాయులు నేతాజీ, హెచ్ఎం మణిలంజలి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి.

## ప్రభుత్వ భూమిలో బోర్డు ఏర్పాటు



**బైరెడ్డిపల్లి, మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని దొంతిరాళ్లపల్లి రెవెన్యూ కి చెందిన ప్రభుత్వ భూమికి రెవెన్యూ అధికారులు బోర్డు ను ఏర్పాటు చేశారు.ఈ గ్రామానికి చెందిన 11 ఎకరాల 33 సెంట్లు, ఇంకో సర్వేనెంబర్‌కు గాను 67 సెంట్లు భూమిని సర్వే చేసి, ప్రభుత్వ భూమిగా గుర్తించి,ఆ భూమిని ఎవరు ఆక్రమించరాదని, ఆక్రమించినట్లయితే శిక్షార్హులని బోర్డు వేయడం జరిగినది. ఈ క్రమంలో మండల తహసిల్దార్ యం యస్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ భూములను గుర్తించడం జరిగిందని.ఎవరు కూడా వాటి జోలికి వెళ్ళకూడదని,వెళ్లినచో తమకు ఫిర్యాదు చేసినట్లయితే వెంటనే చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు ఆర్ఐ దామోదరచారి, వీఆర్వో జై రామ్,తోటి తలారిలు పాల్గొన్నారు.

## హైస్కూల్‌ను సందర్శించిన ఎంపిడిఓ



**ఐరాల, మేజర్‌న్యూస్:** మండలంలోని ఎం. పైపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, ఐరాలలో ఉన్న ప్రభుత్వ హైస్కూల్ లను బుధవారం ఉదయం ఐరాల మండల అభివృద్ధి అధికారి ఎ. చంద్రశేఖర్ రెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థిలకు వ్యక్తి గత పరిశుభ్రత, మధ్యాహ్నం భోజన పథకం సంపూర్ణ పోషకాహారం. నాణ్యతను పరిశీలించి ఎం.పి.డి.ఓ సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంపూర్ణ పోషకాహారం ను విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం ను అందిచాలని,ప్రధాన ఉపాధ్యాయులకు, మద్యాహన భోజన పథకం సిబ్బంది కి సూచించారు.అదేవిదంగా 10 వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు వందరోజులు ప్రణాళిక కార్యక్రమంను ఐరాల మండల అభివృద్ధి అధికారి ఎ. చంద్ర శేఖర్ రెడ్డి పరిశీలించి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు..

# శ్రీకాళహస్తీశ్వరుడి సేవలో శృంగేరి పీఠాధిపతి

**స్వాగతం పలికిన దేవాదాయ శాఖ మంత్రి ఆనం, ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు శృంగేరి పీఠాధిపతి జగద్గురు శ్రీ విధుశేఖర భారతి స్వామిజీ బుధవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనార్థం విచ్చేశారు. జగద్గురు విధుశేఖర భారతి మహా స్వామి జీ, జగద్గురు మహా సంస్థానం శృంగేరి పీఠం వారికి ఆలయం బిచ్చలా గోపురం దగ్గర ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, ఆలయ కార్యనిర్వాహణాధికారి బికే వెంకటేశులు సాదరంగా ఆహ్వానించి వారికి శ్రీస్వామి అమ్మవార్ల అభిషేకం, దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి, ఆలయ ట్రస్ట్



బోర్డు చైర్మన్ కొట్టే సాయిప్రసాద్, ఆలయ కార్య నిర్వాహణాధికారి బికే వెంకటేశులు, ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు గుర్రప్ప శెట్టి, గోపీనాథ్, పగడాల మురళి, లక్ష్మమ్మ, సావిత్రి, ప్రధానఅర్చకులు సంబంధం, గురుకుల్ కరుణాకర్ గురుకుల్, ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, ఏఈఓ హేమామాలిని, లోకేష్ బాబు, పర్యవేక్షకులు నాగభూషణం, శ్రీహరి, ఆలయ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, వేదపండితులు అర్చకులు పాల్గొన్నారు. జగద్గురు విదుశేఖరభారతీ మహాస్వామీజీ,శృంగేరి పీఠం వారిని కలవడానికి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి విచ్చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో శ్రీకాళహస్తికి విచ్చేసిన శృంగేరి పీఠాధిపతులను దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శృంగేరిపీఠ జగద్గురు విదుశేఖర భారతీ మహాస్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానంనకు శృంగేరి జగద్గురు





వు పీఠాధిపతి భారతిస్వామి విచ్చేశారు. శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. అనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఆలయ ఈఓ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ భాను ప్రకాష్, పాలకమండలి చైర్మన్, సభ్యులు, కూటమి నాయకులు పాల్గొనడం జరిగింది. దర్శనానంతరం పీఠాధిపతి ఆశీస్సులు తీసుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. ఆ పరమేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని మనసారా కోరుకుంటున్నాను. అనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్. ఎన్డీఏ కూటమి నాయకులు. తెలుగుదేశం పార్టీ నాయకులు. దేవస్థానం అధికారులు, వేద పండితులు, అర్చకులు పాల్గొన్నారు.



## శ్రీవారి సేవలో అహోబిలం మఠాధిపతి 46వ జీయర్‌స్వామి

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని అహోబిలం 46వ జీయర్ అయిన రంగనాథ యతేంద్ర మహాదేశీయ స్వామీజీ బుధవారం ఉదయం దర్శించుకున్నారు. ఆయన శిష్య బృందంతో కలిసి శ్రీవారి ఆలయ మహా ద్వారం వద్ద చేరుకోగా అక్కడ ఆలయ సంప్రదాయం ప్రకారం ఆలయ అర్చకులు, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి ఇతర అధికారులు ఇస్తికాఫల్ స్వాగతం పలికి ఆలయంలోకి ఆహ్వానించారు.



శ్రీవారిని దర్శించుకొని స్వామీజీకి రంగనాయక మండపంలో అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మున్సిపల్ కౌన్సిల్‌లో సాధారణ సమావేశం

**అజెండాలోని అంశాలకు ఆమోదం**

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు పురపాలక సంఘం నందు ఉదయం 11.45 నిమిషాలకు సాధారణ సమావేశం మున్సిపల్ చైర్‌పర్సన్ చాముండేశ్వరి అధ్యక్షతన నీలం సంజీవరెడ్డి కౌన్సిల్ హాల్ నందు నిర్వహించడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి మాట్లాడుతూ కౌన్సిల్ అజెండాను చైర్మన్, కౌన్సిల్ సభ్యులు ఆమోదించడమైనది. ప్రస్తుత కౌన్సిల్ పదవీకాలం పూర్తి కావడం వలన కమిషనర్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ చాముండేశ్వరితో పాటు కౌన్సిలర్ అందరికి పూల మాలలు వేసి శాలవాకప్పి ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, మున్సిపల్ మేనేజర్ ఖాదర్ మోహిద్దీన్, మున్సిపల్ ఏఈ స్నేహప్రియ, ఏ ఈ శిరీష, టిపిఓ ఇందిరా, మెప్మా బాబా, సానిటరీ ఇన్స్పెక్టర్ బాబు రెడ్డి నాయక్, ప్రభుత్వ శాఖల ఉద్యోగస్తులు పాల్గొన్నారు.





## ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విద్యార్థి మృతి

**మరొక విద్యార్థికి తీవ్ర గాయాలు**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట పట్టణ పరిధిలోని మల్లాం జాతీయ రహదారి కూడలి వద్ద బుధవారం సాయంత్రం కంటైనర్ లారీ టీవీఎస్ స్కూటీని ఢీకొనడంతో ఇద్దరు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో పరిస్థితి విషమంగా ఉన్న షేక్ షమీఉల్లా(16)ను మెరుగైన వైద్యం కోసం తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతిచెందాడు. పట్టణ పరిధిలోని రాజగోపాలపురం ప్రాంతానికి చెందిన ఐదు మంది విద్యార్థులు రెండు బైక్‌లలో వాకాడు లైట్‌హౌస్ సమీపంలో స్విమింగ్ ఫూల్‌కు వెళ్లారు. తిరిగి వస్తుండగా పట్టణ పరిధిలోని మల్లాం జాతీయ రహదారి వద్ద షమీవుల్ల, ధృవ్ నడుపుతున్న టీవీఎస్ స్కూటీని చెన్నై నుంచి ఢిల్లీకి వెళుతున్న కంటైనర్ లారీ వీరి స్కూటీని ఢీకొనింది. ఈ ప్రమాదంలో వెనుక కూర్చుని ఉన్న షమీవుల్లాపై కంటైనర్ టైరు ఎక్కడంతో తీవ్రంగా గాయపడ్డాడు. టీవీఎస్ స్కూటీ నడుపుతున్న ధృవ కూడా తీవ్రంగా గాయపడ్డాడు. హైవే అంబులెన్స్ సిబ్బంది హుటాహుటీనా వీరిద్దరిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందించారు. షమీఉల్లా పరిస్థితి విషమంగా ఉండడంతో 108 అంబులెన్స్‌లో గూడూరు ఏరియా వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. దీంతో మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ సంఘటనపై ఎస్ఐలు భానుప్రసన్న, బ్రహ్మానాయుడులు ఆసుపత్రి వద్దకు చేరుకుని వివరాలు సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## మామిడి తోటకు నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

**100 మామిడి చెట్లు అగ్నికి ఆహుతి**

**రెండు లక్షల రూపాయల ఆస్తి నష్టం**

**గంగాధర నెల్లూరు, మేజర్‌న్యూస్:** గుర్తు తెలియని వ్యక్తులు మామిడి తోటకు నిప్పు పెట్టడంతో వంద మామిడి చెట్లు అగ్నికి ఆహుతై సుమారు రెండు లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని ఆవేదన చెందిన రైతు గంగాధర నెల్లూరు గ్రామానికి చెందిన చంగల్‌రాయన్ అనే రైతు తనకున్న మూడు ఎకరాలలో 10సంవత్సరాల మామిడి తోటను ఏర్పాటు చేసుకున్నాడు. ప్రస్తుతం విరబూసిన మామిడి పూతతో ఈ సంవత్సరం అధిక దిగుబడి వస్తుందన్న ఆశతో ఉన్న రైతుకు హఠాత్తుగా మంగళవారం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో 100 చెట్లు పూర్తిగా ఖాళీ బూడిదయింది దీంతో ఆ రైతు చేతికి రావలసిన పంట బూడిద కావడంతో ఆవేదన చెందాడు. నష్టపోయిన రైతును ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.



## టీటీడీ ట్రస్ట్‌లకు రూ.20 లక్షల విరాళం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎస్వీ గోసంరక్షణ ట్రస్ట్‌కు రూ.10లక్షలు, వేంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (స్విమ్స్)కు రూ.10లక్షలు విరాళం అందింది. ముంబైకి చెందిన రాజేంద్ర జ్యువెలరీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ డైరెక్టర్‌లు బేరూలాల్ జైన్, మీనేష్ జైన్‌లు ఈ విరాళాన్ని అందించారు. తిరుపతి టిటిడి పరిపాలనా భవనంలోని ఈఓ ఛాంబర్‌లో టీటీడీ ఈఓ ముద్దాడ రవిచంద్రకు దాతలు విరాళం డీడీలను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు జి.భాను ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. దాతలను టీటీడీ ఈఓ అభినందించారు.



జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

# “టార్గెట్ తిరుమల”గా వైసీపీ నేతల వ్యవహారం..

**-భూమన కరుణాకర్ రెడ్డి చిల్లర రాజకీయాలు మానుకోవాలి**
**-టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి**

**తిరుపతి సిటీ, మేజర్ న్యూస్:** అధికారం కోల్పోయాక చేయడానికి పనులేవీ లేక”టార్గెట్ తిరుమల”గా వైసీపీ నేతలు వ్యవహరించడం సిగ్గుచేటని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి,టీటీడీ పాలకమండలి సభ్యుడు జి.భాను ప్రకాష్ రెడ్డి అన్నారు.బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..తాడేపల్లి ప్యాలెస్ నుండి మాజీ సీఎం అనకొండలను తిరుపతిలో వదిలారని,అందులో భాగంగానే తిరుపతిలో భూమన కరుణాకర్ రెడ్డి అనే నయా జేమ్స్ బాండ్ తయారయ్యారని ఎద్దేవా చేశారు.వైసిపి అధికారంలో ఉన్నప్పుడు హిందువులు,హిందూ ఆలయాలపై దాడులు చేశారు. ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నా..అదే రీతిన వ్యవహరించడం బాధాకరమన్నారు.జగన్మోహన్ రెడ్డి అనకొండలను వదిలితే.. ఇక్కడ ఉండేది ఆదిశేషు అన్నారు. అనకొండలు తోక ఊపిన దానికే 2024లో 11 సీట్లు వచ్చాయి. వారి తీరు ఇదే విధంగా కొనసాగితే 2029లో ఒక్క సీటు కూడా రాదని గుర్తుంచుకోవాలన్నారు. ఒక నాస్తికుడు అయిన భూమన కరుణాకర్ రెడ్డి తాను ఏ తప్పు చేయలేదని అఖిలాండము వద్ద చేతిలో కర్పూరం పెట్టుకున్నంత మాత్రం సరిపోదు.గంగలో మునిగినా ఆయన చేసిన పాపం పరిహారం కాదన్నారు. పరకామణిలో బంగారు బిస్కెట్లను దొంగతనం చేసిన పెంచలయ్య అనే వ్యక్తిని నాన్ బెయిలబుల్ కేసు పెట్టి రిమాండ్ కు పంపడం జరిగిందన్నారు.మీ హయాంలో పరకామణి చోరీ నిందితుడు రవికుమార్ పై ఏం చర్యలు తీసుకున్నారు భూమన అంటూ ప్రశ్నించారు.2023 జూన్ 13వ తేదీ శివశంకర్ అనే విజిలెన్స్ అధికారి భక్తులు హుండీలో వేసే కానుకను అతను కాజేస్తే ఏం చర్యలు తీసుకున్నారని నిలదీశారు.తాము అప్పుడు ఇప్పుడు శ్రీవారి ఆస్తికి కాపలా కుక్కలమే అని స్పష్టం చేశారు. తాము శ్రీవారి సొమ్మును పరిరక్షించే కుక్కల మైతే..మీరు దానిని కాజేయాలని గోతి కాడ ఉండే గుంట నక్కలన్నారు. కరుణాకర్ రెడ్డి పదేపదే ప్రెస్ మీట్ పెట్టి తమ కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించే ముందు అతనిని అతను ప్రశ్నించుకుంటే మంచిది అన్నారు. పెంచలయ్య పరకామణి చోరీ విషయం మొత్తం సాక్ష్యాలు, ఆధారాలు కోర్టుకు సమర్పించాము.శివశంకర్ చోరీ వ్యవహారం మీరు




ఎందుకు డిలీట్ చేశారో సమాధానం చెప్పాలని అన్నారు.తాను గతంలో అలాగే ప్రస్తుతం బోర్డు సభ్యుడిగా ఎలాంటి అవినీతికి పాల్పడలేదని కాణిపాకం లో తడి బట్టలతో ప్రమాణం చేస్తానని,నీవు ఎలాంటి కమిషన్లు తీసుకోలేదని ప్రమాణం చేస్తావా అని కరుణాకర్ రెడ్డికి సవాల్ విసిరారు.రెండుసార్లు టీటీడీ బోర్డు చైర్మన్ గా, రెండుసార్లు సభ్యుడిగా, ఎమ్మెల్యేగా పనిచేసిన నీవు చిల్లర రాజకీయాలు చేసి నీ స్థాయి దిగజార్చుకోవద్దని భూమనకు హితవు పలికారు. నీవు ఎన్ని ప్రెస్ మీట్ లైనా పెట్టుకో.అయితే నిజా నిజాలు తెలుసుకుని వాస్తవాలు ప్రజలకు చెప్పాలని భూమనకు సూచించారు.సమావేశంలో బిజెపి నాయకులు పొనగంటి భాస్కర్, మల్ల కుప్పం శేఖర్, జీవన్ రాయల్, సుబ్బు యాదవ్,కరుణాకర్ రెడ్డి, ప్రభాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 17న శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మార్చి 19న ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని మార్చి 17వ తేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది.ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.

**వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు..** కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కారణంగా మార్చి 17న వీఐపీ బ్రేక్ దర్శనాలు, అష్టదళ పాదపద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది. 16వ తేది ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవు.అదేవిధంగా మార్చి 19న ఉగాది ఆస్థానం సందర్భంగా ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా విఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయడమైనది. ఈ కారణంగా మార్చి 18వ తేది విఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవు.

## డిడిఓలను అభినందించిన ఎంపీడీవో

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** పంచాయతీ అభివృద్ధి అధికా రులను వెదురుకుప్పం ఎంపీ డీవో ఎల్ పురుషోత్తం అభి నందించారు.




డిడిఓలను సన్మానిస్తున్న ఎంపీడీవో

మండలంలోని ఏకీకృత కుటుంబ సర్వే, ఇంటి పన్ను వసూళ్లు నూరు శాతం, ఐ వి ఆర్ కాల్స్ లో జిల్లాలో నూరు శాతం సాధిం చినందుకు పంచాయతీ అభివృద్ధి అధికారులను అభినందించారు. అదే విధంగా ఈ కేవైసీ అప్డేట్, పీ 4 బంగారు కుటుంబాలు, ఇతర సర్వేలను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

## ఓఇఎం శిక్షకులచే ఆర్టీసీ మెకానిక్‌లకు శిక్షణ..

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** మంగళవారం స్థానిక జిల్లా ప్రజా రవాణా అధికారి (డిపిటిఓ) కార్యాలయంలోని సమావేశ మందిరం నందు డిపిటిఓ జగదీష్ ఆదేశాల మేరకు అశోక్ లేలాండ్ వాహనాల పనితీరు మెరుగుదల చర్యలపై (ముఖ్యంగా బ్రేక్ వ్యవస్థ పనితీరు) జెడ్‌ఎఫ్ కమర్షియల్ (వ్యాబ్ కో) సంస్థకు చెందిన(ఒరిజినల్ ఎక్విప్మెంట్ మ్యానుఫ్యాక్చర్) సాంకేతిక నిపుణుడు సుమన్, తిరుపతి జిల్లా డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ బాలాజీల ఆధ్వర్యంలో బ్రేక్స్ నిర్వహణ సంబంధిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లాలోని పది డిపోల నుండి సాంకేతిక మరమ్మతుల నిర్వహణ సిబ్బంది అలాగే పర్యవేక్షణ సహాయకులు హాజరయ్యారు.ఈ క్రమంలో బ్రేక్ సంబంధిత నిర్వహణ విధానాలు, సరికొత్త అంశాలపై అవగాహన అలాగే పనితీరు విడుదల అంశాలపై నిపుణులతో చర్చించి నేర్చుకోవడం జరిగింది.



# అర్హులైన ప్రతి ఒక్కరికీ కృత్రిమ అవయవాలు అందజేస్తాం..

**సూళ్లూరుపేట జెడ్పి బాలికల పాఠశాలలో దివ్యాంగుల మదింపు శిఖరం లో పాల్గొన్న ఎమ్మెల్యే**

**సూళ్లూరుపేటరూరల్, మేజర్‌న్యూస్.** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో ఉన్న జెడ్పి బాలికల ఉన్నత పాఠశాలలో బుదవారం ఏర్పాటు చేసిన దివ్యాంగుల ఉపకరణాల మదింపు శిభిరం కార్య క్రమానికి ముఖ్య అతిథిలుగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సామాజిక న్యాయం, సాధి కారత మంత్రిత్వ శాఖ, జిల్లా సంయుక్తంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా నియోజక వర్గంలో అర్హులైన దివ్యాంగులు అందరికి నూటికి నూరు శాతం అన్ని సక్రమంగా ఉన్న ప్రతి ఒక్కరికీ అవసరమైన కృత్రిమ అవయవాలు, వినికిడి



యంత్రాలు, వీల్ చైర్లు, ట్రై సైకిళ్ళు, వాకింగ్ స్టిక్స్, తదితర సామాగ్రిని ఉచితంగా అందించాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని అర్హులైన దివ్యాంగులు , వయోవృద్ధులు, ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అధికారులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు ఆకుతోట రమేష్, నాయకులు, వివిధ శాఖల అధికారులు, దివ్యాంగులు, వృద్ధులు, తదితరులు పాల్గోన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**ఎస్‌ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** ఎస్ ఆర్ పురం మండలంలోని 49 కొత్తపల్లి మిట్టకు చెందిన వెంకటరెడ్డి కుమార్తె మౌనిష వివాహానికి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చిత్తూరు వైసిపి సమన్వయకర్త విజయానంద రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వధూవరులను ఆశీర్వదించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన జీవితంలో వచ్చే ఒడిదుడుకులను అధిగమించి సమాజానికి ఆదర్శ దంపతులుగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు గురువారెడ్డి జిల్లా క్రియాశీలక కార్యదర్శి విజయ బాబు స్థానిక సర్పంచ్ ఢిల్లీయ్యా కోటిరెడ్డి బాబు కటికపల్లి సర్పంచ్ మార్ కొండయ్య యుగంధర్ సుధాకర్ భాస్కర్ శేషాద్రి



దేవరాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ప్రయాణికులకు అవగాహన సదస్సు: జి.ఆర్.పీ పోలీసులు

**కుప్పం, మేజర్ న్యూస్ :** కుప్పం రైల్వే స్టేషన్ పరిధిలో ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని రైల్వే పోలీసులు ఆధ్వర్యంలో



అవగాహన సదస్సు నిర్వహించారు. బుధవారం కుప్పం రైల్వే స్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో రైళ్లలో జరుగుతున్న నేరాలు, దొంగతనాలు నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రయాణికులకు వివరించారు. ఈ సందర్భంగా రైలులో ప్రయాణించే సమయంలో అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే రైళ్లపై రాళ్లు వేయడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని, అటువంటి చర్యలు రైలు ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు కలిగించే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలు, ప్రయాణికులు రైల్వే నిబంధనలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని, ఏదైనా అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే సమాచారం అందించాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో కుప్పం జి.ఆర్.పీ హెడ్ కానిస్టేబుల్ రమేష్, శివ పాల్గొని ప్రయాణికులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రయాణికులు పాల్గొన్నారు.

## నేడు మహతిలో నైపుణ్య శిక్షణ కార్యక్రమం..

**తిరుపతి సిటీ, మేజర్ న్యూస్:** నేడు (12వ తేదీ గురువారం) స్థానిక మహతి కళాక్షేత్రం నందు మెగా ఇంపాక్ట్ వ్యవస్థాపకుడు, సైకాలజిస్ట్ గంప నాగేశ్వరరావు ఆధ్వర్యంలో డాలర్స్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో యువతకు ఉచిత వ్యక్తిత్వ వికాస శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఐ సి ఐ నేషనల్ హెడ్ బోర్డు మెంబర్ శ్రీధర్ విటలం తెలిపారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్యక్రమం ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉంటుందన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు కేవలం విద్య మాత్రమే కాకుండా నైపుణ్యం కూడా అవసరమన్నారు. కావున తిరుపతి అలాగే పరిసర ప్రాంతాలలోని యువత నిరుద్యోగులు నిరుపేద విద్యార్థులు అందరూ ఈ నైపుణ్య శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యి భవిష్యత్తుకు ఎలాంటి పునాదులు వేసుకోవాలో తెలుసుకోవచ్చున్నారు. సమావేశంలో పంచముఖేశ్వరరావు,ముని లక్ష్మీ, రాజేష్ కుమార్, శ్రీపాదరం మదునూరి, తదితరులు పాల్గొన్నారు.



# కమిటీలు బాలల సంరక్షణ కేంద్రాలను తనిఖీ చేయండి

## – జిల్లా జాయింట్ కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు, జాయింట్ కలెక్టర్ అదనపు జిల్లా మేజిస్ట్రేట్ అధ్యక్షతన తిరుపతిలో జిల్లా స్థాయి తనిఖీ కమిటీ అధికారికంగా ఏర్పాటు చేయబడింది. ఈ కమిటీ జువెనైల్ జస్టిస్ యాక్ట్ క్రింద రిజిస్టర్ చేయబడిన బాలల సంరక్షణ కేంద్రాలు తనిఖీ చేసి పిల్లల సంక్షేమం భద్రతను నిర్ధారించే పనిలో ఉన్న ఈ కమిటీ జిల్లా అంతటా ఉన్న పిల్లల సంరక్షణ సంస్థల సమగ్ర తనిఖీలను నిర్వహించడం జరుగుతుంది. పిల్లల యొక్క ఆరోగ్య, మానసిక వారికీ ప్రభుత్వ



పరంగా అందుతున్న సదుపాయాలు గురించి సమాచారము జువెనైల్ జస్టిస్ యాక్ట్ ఫారం 46 – ఏ ప్రకారము సేకరించి కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ వారికీ మహిళా శిశు సంక్షేమ శాఖ, గుంటూరు వారికీ నివేదించటం జరుగుతుందని తెలిపారు. ఆరోగ్యం భద్రత – క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు సురక్షితమైన జీవన వాతావరణం కలిపించాలి అని తెలిపారు. ప్రతి బాలల సంరక్షణ కేంద్రాలు లలో సి సి కెమేరాలు వర్కింగ్ కండిషన్ లో ఉండేలా చూసుకోవాలి అని తెలిపారు. పిల్లలకు సురక్షితమైన తాగునీటిని అందించాలి అని తెలిపారు. మరుగుదొడ్ల శుభ్రం గా ఉండే విధంగ చూసుకోవాలి అని తెలిపారు. సంయుక్త కలెక్టర్,అదనపు జిల్లా మేజిస్ట్రేట్ మాట్లాడుతూ, తనిఖీ బృందం నిస్పక్షపాతముగా తనిఖీలు చేసి ఎటువంటి లోపాలు ఉన్న సంబంధిత యజమానులకు తెలియచేసి వారు తప్పని సరిగా సరిదిద్దు కొనునట్లు తెలియచేయాలని తెలిపారు. నిర్ణిత గడువు లోపల ఈ తనిఖీలు పూర్తి అవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత అధికారిని ఎస్. వసంత బాయి, బాలల సంక్షేమ సమితి సభ్యుడు పి. చంద్ర శేఖర్ రెడ్డి, డాక్టర్ సుకన్య (మెడికల్ ఆఫీసర్), డాక్టర్ పి. ఉదయ్ కిరణ్ (సైకియాట్రిస్ట్), జిల్లా బాలల సంక్షేమ అధికారి వి. శివ శంకర్, ప్రొటెక్షన్ ఆఫీస్ కె. కల్పన పాల్గొన్నారు.




# విద్యార్థులకు, వాకర్స్‌కు అవగాహన కార్యక్రమం నిర్వహించిన శక్తి టీం పోలీసులు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపిఎస్. మార్గదర్శకత్వంలో బుధవారం శక్తి టీం పోలీసులు తిరుపతి నగరంలోని తాటితోపు, వెంకటపతి నగర్, శ్రీ కపిలేశ్వరస్వామి హై స్కూల్ విద్యార్థులకు, అలాగే వినాయక సాగర్ వద్ద వాకింగ్ చేస్తున్న మహిళలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రమశిక్షణ, చదువు ప్రాముఖ్యత, మంచి స్నేహాలు ఆరోగ్యం పోషణ వంటి అంశాలపై వివరంగా తెలియజేశారు. చదువు ద్వారా వ్యక్తి తన జీవిత స్థాయిని ఎలా పెంపొందించుకోవచ్చో వివరించి, మన ప్రవర్తన ఇతరులకు ఆదర్శంగా ఉండేలా మెలగాలని సూచించారు. అలాగే తల్లిదండ్రులను ఎలాంటి ఆర్థిక ఇబ్బందులకు గురి చేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. చిన్న చిన్న విషయాలకు గొడవలు చేసుకోకుండా ఉండాలని, జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే విధానం గురించి కొన్ని కేస్ స్టడీస్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇదే సందర్భంగా యువత ఎక్కువగా ఎదుర్కొంటున్న సైబర్ నేరాలు గురించి కూడా వివరించారు. ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, డిజిటల్ అరెస్ట్ మోసాలు, జాబ్ సెర్చింగ్ సమయంలో జరిగే మోసాలు, టెక్నాలజీ దుర్వినియోగం వంటి అంశాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా అవసరానికి తీసుకునే లోన్ యాప్‌ల వల్ల జరిగే మోసాలు గురించి హెచ్చరించారు. అలాగే చైల్డ్ కిడ్నాప్, డ్రగ్స్ ప్రమాదాలు, ట్రాఫిక్ నిబంధనలు, చైల్డ్ లేబర్, చైల్డ్ పోర్నోగ్రఫీ, బాల్య వివాహాలు వంటి సామాజిక సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలు పిల్లల భద్రత కోసం రూపొందించిన శక్తి యాప్ (శక్తి అప్) వినియోగంపై వివరించి, అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే 1930 (సైబర్ హెల్ప్‌లైన్), 112 (ఎమర్జెన్సీ), 1972 (చైల్డ్ హెల్ప్‌లైన్) వంటి టోల్ ఫ్రీ నంబర్ల గురించి కూడా తెలియజేశారు.విద్యార్థులు సమాజానికి ఆదర్శప్రాయమైన పౌరులుగా ఎదగాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం పోలీసులు సంబంధిత పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల్లో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి : ఎంపీపీ సరిత జనార్ధన్

**ఎస్‌ఆర్ పురం, మేజర్ న్యూస్:** ఎస్‌ఆర్ పురం మండలంలో బుధవారం మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం ఎంపీపీ సరిత జనార్ధన్




ఆధ్వర్యంలో జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు ఇటీవల గ్రామ సభల్లో గుర్తించిన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు ప్రజలు ఎదుర్కొంటున్న రెవిన్యూ సమస్యలను అధికారులు గుర్తించి సమస్యలను పరిష్కరించాలన్నారు అదేవిధంగా వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో నీటి సమస్య రాకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు రమణ ప్రసాద్ రెడ్డి ఎంపీడీవో వనజ తాసిల్దారు లోకనాథ పిళ్లై మండల సొసైటీ చైర్మన్ నిరంజన్ రెడ్డి ఏపిఎం రోజా ఏపిఓ లలిత మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు సర్పంచులు పాల్గొన్నారు.

# సూళ్లూరుపేటలో గంజాయి, మాదకద్రవ్యాల విక్రయాలను అరికట్టాలి

**సూళ్లూరుపేట రూరల్, మేజర్ న్యూస్:**
తిరుపతి జిల్లా సూళ్లూరుపేట వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయం నందు బుదవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు తిరుపతి జిల్లా కార్యదర్శి హెచ్.లోకేష్ పాల్గొన్నారు. లోకేష్ మాట్లాడుతూ, సూళ్లూరుపేట పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విచ్చల విడిగా గంజాయి, మాదకద్రవ్యాలు ఎక్కువగా విక్రయాలు జరుగుతున్నాయి, సూళ్లూరుపేట పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలు, కళాశాల ఆవరణంలోనే గంజాయ విక్రయాలు ఎక్కువగా ఉన్నాయి, ఈ గంజాయి, మాదకద్రవ్యాలకు విద్యార్థులు మరియు యువకులు బానిసలు అవుతున్నారు. దీనిపై వెంటనే ప్రభుత్వం, అధికారులు, ప్రజా ప్రతినిధులు గంజాయి మాధకాద్రవ్యలు అరికట్టే దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాము, బయట ప్రాంతాలలో సూళ్లూరుపేట అంటేనే గంజాయికి నిలయం అని ఆరోపణ వస్తున్నాయి అసలు సూళ్లూరుపేట అంటేనే ఒక చరిత్ర కలిగిన పట్టణంగా గుర్తింపు పొందింది . అలాంటి సుళ్లూరు పేటలో సతీష్ థావ న్ స్పేస్ సెంటర్ షార్,అలాగే శ్రీ చెంగా ళ్ళమ్మ ఆలయం, కంపెనీలు ఇలా చెప్పుకో దగ్గ ప్రదేశాలు ఎన్నో ఉన్నాయి ఇవన్నీ వదిలేసి ఇవాళ గంజాయి, మాదకద్రవ్యాల విక్రాయాలు ,అతివేగంగా సూళ్లూరు పేటలో దూసుకుపోవడంపై అధికారులు, ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరించడం చాలా బాధాకరమైన విషయం ఇవాళ దేశ భవిష్యత్తు విద్యార్థుల, యువకుల చేతిలో ఉన్నాయని రాజకీయ నాయకులు చెప్పడం, అదే విద్యార్థిలు, యువకులను గంజాయి,మాదకద్రవ్యాలు మత్తులో ముంచడం ఇదేన. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు సూళ్లూరుపేట నియోజకవర్గ అధ్యక్షులు పి వరప్రసాద్, ఎస్ఎఫ్ఐ సూళ్లూరుపేట నియోజకవర్గం అధ్యక్షులు పి నాగరాజు, ఏఐటీయూసీ కార్యవర్గ సభ్యులు జి హరికృష్ణ పాల్గొన్నారు.




# ముత్యాలమ్మ జాతరకు సూళ్లూరుపేట డిపో నుంచి 10 బస్సులు : డిపో మేనేజర్'

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:**' నెల్లూరు జిల్లా పరిధిలోని తూర్పు కనుపూరులో ఈ నెల 10 నుంచి 13 వరకు అంగరంగ వైభవంగా నిర్వహించే ముత్యాలమ్మ జాతరకు సూళ్లూరుపేట ఆర్టీసి డిపో నుండి 10 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరుగు తుందని డిపో మేనేజర్ తెలిపారు. అంతే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు స్త్రీ శక్తి పథకం కూడ వర్తిస్తుందని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో యూని యన్ నాయుకులు తదితరులు పాల్గొన్నారు.



# యస్, పేట ఎన్ .పేట మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారిగా ఆర్డీఓ

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజక వర్గంలోని సూళ్లూరుపేట, నాయుడుపేట, మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారిగా సూళ్లూరుపేట రెవిన్యూ డివిజన్ అధికారి దేవేందర్ రెడ్డిని, నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది. రాష్ట్రంలోని మున్సిపాలిటీలు ,



మరియు నగర పంచాయితీలలో పదివి కాలం పూర్తి కావడంతో తిరిగి ఎన్నికలు జరిగి ప్రజాప్రతినిధులు భాధ్యతలు చేపట్టే వరకు అప్పటి దాకా పరిపాలన సజావుగా సాగేందుకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు ప్రభుత్వం ' నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

# అబ్జర్వర్ బిరుదవోలు శ్రీకాంత్‌రెడ్డికి ఘన సన్మానం

### శాలువా కప్పి గౌరవించిన నాయుడుపేట మండల అధ్యక్షుడు ఒట్టూరు కిషోర్ కుమార్ యాదవ్

**నాయుడుపేట,మేజర్ న్యూస్:** సూళ్లూరుపేట నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్‌గా నియమితులైన బిరుదవోలు శ్రీకాంత్‌రెడ్డిని నాయుడుపేట మండల పార్టీ అధ్యక్షుడు ఒట్టూరు కిషోర్ కుమార్ యాదవ్ ఘనంగా సన్మానించారు. బుధవారం నాయుడుపేట పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య క్యాంపు కార్యాలయంలో జరిగిన ఆత్మీయ కలయిక కార్యక్రమంలో కిషోర్ కుమార్ యాదవ్ అబ్జర్వర్‌కు శాలువా కప్పి మర్యాదపూర్వకంగా అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా కిషోర్ కుమార్ యాదవ్ మాట్లాడుతూనియోజకవర్గ అబ్జర్వర్ నియామకంతో కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం వచ్చిందని, మండల పరిధిలో పార్టీ




బలోపేతానికి సమిష్టిగా కృషి చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధికి స్పీడ్ బ్రేకర్

### తెలుగుదేశం నేత డా.యం.ఉమేష్ రావు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్సార్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పరిశ్రమలను, కంపెనీలను తరిమేసిన జగన్ రెడ్డి, ఇప్పుడు కోర్టుల ద్వారా రాష్ట్ర అభివృద్ధికి స్పీడ్ బ్రేకర్‌లా మారాడని తెలుగు దేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపించారు. వైసీపీ ఎంపీ మద్దిల గురుమూర్తి ద్వారా గూగుల్ డేటా సెంటర్‌పై హైకోర్టులో పిల్ వేయించడం అంటే రాష్ట్ర భవిష్యత్తుపై జగన్ గొడ్డలి పెట్టు వేయడమే అని, ఇటువంటి పైశాచిక చర్యలు జగన్ రెడ్డి ఒక్కడికే సాధ్యం అని ఆరోపించారు. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో 1,000 మెగావాట్ల గూగుల్ ఏఐ డేటా సెంటర్ విశాఖకు వచ్చింది అనగానే మొదట 'అదొక గోడౌన్' అని వైసీపీ నేతలతో అనిపించిన జగన్... తర్వాత ప్లేట్ మార్చి గూగుల్ ని తెచ్చింది నేనే అన్నాడు. ఇప్పుడేమో అసలు విశాఖకు గూగుల్ డేటా సెంటర్ ను రానివ్వకుండా తిరుపతి వైసీపీ ఎంపీ మద్దిల గురుమూర్తితో హైకోర్టులో పిల్ వేయించి రాష్ట్ర యువత ఉపాధి అవకాశాలపై నీళ్ళు చల్లుతున్నాడని ఆరోపించారు. కియా మోటార్స్‌ను తరిమేయా లని, అమరావతిని నాశనం చేయాలని శతవిధాలా ప్రయత్నించిన జగన్‌రెడ్డి ఇప్పుడు విశాఖ గూగుల్‌పై పడ్డారని, అభివృద్ధిని అడ్డుకోవడంలో జగన్ సరికొత్త రికార్డులు సృష్టిస్తూ తన పిచ్చి చేష్టలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువ ప్రపంచాన్ని వణికిస్తున్నాడని ఆరోపించారు. ప్రపంచ టెక్‌దిగ్గజం గూగుల్ విశాఖకు వస్తే ఉత్తరాంధ్ర రూపురేఖలు మారిపోయి విశాఖ యువతకు ఉజ్జ్వల భవిష్యత్తు దక్కుతుందని తెలిపారు. కానీ, జగన్‌రెడ్డి మాత్రం తన పాలనాకాలంలో విశాఖ పట్నంలో ఒక్క కంపెనీ రాలేదు, ఇప్పుడు బాబు హయాంలో వస్తే నా పరువు పోతుందన్న అసూయతో ఏకంగా గ్లోబల్ ఇన్వెస్టర్లనే భయపెడుతున్నాడన్నారు. అధికారంలో ఉన్న ఐదేళ్లూ తన భూ దాహానికి విశాఖను మింగేసిన జగన్. అధికారం కోల్పోయాక విశాఖపై పగ బట్టాడని, విశాఖకు గూగుల్‌డేటా సెంటర్ రావడం చూసి దేశం గర్విస్తోంటే జగన్ మాత్రం ఆ గూగుల్‌ను తరిమేయ డానికే కంకణం కట్టుకొని తన వైసీపీ నేతలతో కేసుల మీద కేసులు వేయిస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు మణి, రమేష్, సులేమాన్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు చట్టాలు, సోషల్ మీడియా ప్రభావంపై అవగాహన

**చిత్తూరు క్రైం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా అంతటా దేశ భవిష్యత్తు అయిన విద్యార్థులకు



చట్టాలు, సోషల్‌మీడియా ప్రభావం, ధైర్య స్పర్శ, మత్తు పదార్థాల దుష్ప్ర భావాలు వంటి వాటిపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న జిల్లా పోలీసులు. ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ రాజశేఖర రాజు పర్యవేక్షణలో జిల్లా నందు విద్యార్థిని విద్యార్థులకు జిల్లా పోలీసులచే విస్తృత స్థాయిలో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్రమంలో ఈరోజు చిత్తూరు 1 టౌన్ ఇన్స్పెక్టర్ మహేశ్వర్, మహిళా స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, చిత్తూరు క్రైమ్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వరరావు చిత్తూరు పట్టణంలోని ాఎఖచీ ఆడిటోరియంలో విద్యార్థులకు మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, సైబర్ నేరాలు, మహిళలు మరియు పిల్లలపై నేరాలు, ట్రాఫిక్ భద్రత వంటి అంశాలపై సుమారు 200 మంది విద్యార్థులు, అధ్యాపకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. 1 టౌన్ మహేశ్వర్ మాట్లాడుతూ యువతలో పెరుగుతున్న మత్తు పదార్థాల వినియోగం భవిష్యత్తును నాశనం చేస్తుందని హెచ్చరించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలు తప్పకుండా పాటించాలని, హెల్మెట్ ధరించ డం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు. మహిళా పోలీస్ స్టేషన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలు, పిల్లల భద్రతపై అవగాహన కల్పించారు. ఎవరైనా అనుచితంగా ప్రవర్తించినట్లయితే వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. క్రైమ్ స్టేషన్ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తెలియని లింకులు, ఫేక్ కాల్స్, ఓటీపీ మోసాల నుండి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియాను బాధ్యతతో ఉపయోగించాలని, వ్యక్తిగత వివరాలను ఎవరితోనూ పంచుకోకూడదని తెలియజేశారు. అనంతరం జిల్లా ఎస్పీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "ధైర్య స్పర్శ" కార్యక్రమం ద్వారా ప్రజలు భయపడే ప్రాంతాలు, అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, అవి ప్రజలు నిర్భయంగా సంచరించే సురక్షిత ప్రాంతాలుగా మార్చడమే లక్ష్యమని వివరించారు. ఈ కార్యక్రమానికి ఖూూా న్యాయమూర్తి భారతీ, కళాశాల ప్రిన్సిపాల్ జీవనజ్యోతి, నిర్మల, సుబ్రహ్మణ్యం, సిబ్బంది హాజరయ్యారు.

## వాకర్స్‌కు మజ్జిగ పంపిణీ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఎండ తీవ్రత ఎక్కువ కావడంతో నగర పరిధిలో 14వ డివిజన్లోని ఎస్‌జిఎస్ ఆర్ట్స్ కళాశాల కూడలి వద్ద గోవిందరాజ స్వామి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు బుధవారం చలివేంద్రం వద్ద ఏపీ స్టూడెంట్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హేమాద్రి యాదవ్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఎండలు తగ్గి చలివేంద్ర పూర్తయ్య వరకు ప్రజలకు చల్లని కుండ నీరుతో పాటు ప్రతిరోజు మజ్జిగను అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పిసి రాయలు, కార్పొరేటర్ ఎస్కే బాబు, సెక్రటరీ విజయంభాస్కర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ రాపూరి ప్రసాద్ బాబు, యశోద చక్రపాణి గౌడ్, వాకర్స్ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.



## వైయస్ఆర్‌సీపీ బలోపేతమే లక్ష్యం

### మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

### కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుదాం

### కిలివేటి సంజీవయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన నియోజకవర్గ అబ్జర్వర్ బిరుదవోలు శ్రీకాంత్ రెడ్డి



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా, కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రజా సమస్యలపై నిరం తరం పోరాడుతామని మాజీ ఎమ్మెల్యేకిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. బుధవారం నాయుడుపేట పట్టణంలోని కిలివేటి సంజీవయ్య కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు సూళ్లూరుపేట నియోజకవర్గ అబ్జర్వర్‌గా నియమితులైన బిరుదవోలు శ్రీకాంత్‌రెడ్డి.. కిలివేటి సంజీవయ్యను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నూతనంగా ఎన్నికైన సూళ్లూరు పేట నియోజకవర్గ అబ్జర్వర్‌గా బిరుదవోలు శ్రీకాంత్‌రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పార్టీ అధిష్టానం వేయడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. వైకాపా పార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సూళ్లూరుపేట నియోజకవర్గ అబ్జర్వర్‌గా నియమించడం సంతోషంగా ఉందని నియోజకవర్గంలో పార్టీ ప్రస్తుత పరిస్థితి, భవిష్యత్ అన్నారు .కార్యాచరణ పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యల గురించి సుదీర్ఘంగా చర్చించారు. కార్యకర్తలకు అండగా ఉంటూ, ప్రజా సమస్యలపై పోరాడాలని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు క్రమశిక్షణతో పనిచేసే కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గ అబ్జర్వర్‌గా శ్రీకాంత్ రెడ్డి నియామకం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో సమన్వయంతో పనిచేస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను నియోజకవర్గంలో రెపరెపలాడిస్తామని పిలుపునిచ్చారు. అబ్జర్వర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారి విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డికి నియోజకవర్గంలోని వైకాపా సీనియర్ నాయకులు,ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి.నాయుడుపేట మున్సిపల్ చైర్మన్ కటకం దీపికా,సూళ్లూరుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి,మండల పార్టీ అధ్యక్షుడు అల్లూరు అనిల్ రెడ్డి,దొరవారిసత్రం మండల సీనియర్ నాయకులు వేణుంబాక మునుస్వామి నాయుడు,నాయుడుపేట మండల పార్టీ అధ్యక్షుడు ఓటూరు కిషోర్ యాదవ్, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి దేశిరెడ్డి మధుసూదన్ రెడ్డి,ఓజిలి మండల పార్టీ అధ్యక్షుడు పాదర్తి హరినాథ్ రెడ్డి,నియోజకవర్గంలోని వివిధ మండలాల తడ, దొరవారిసత్రం, సూళ్లూరుపేట పట్టణంపార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, వైకాపా నాయకులు కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, పాల్గొన్నారు.

## అన్నమాచార్య కళామందిరంలో ఘనంగా రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ వర్ధంతి





**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తాళ్లపాక అన్నమాచార్యుల సంకీర్తనలను పరిష్కరించడంలో రాళ్ళ పల్లి అనంతకృష్ణ శర్మ విశేష కృషి చేశా రని ఎస్‌పిడబ్ల్యూ మహిళా డిగ్రీ పిజి కళాశాల తెలుగు అధ్యాపకులు డా.శోభ తెలిపారు. టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు, హిందూ ధార్మిక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో బుధవారం ఉదయం రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ 47వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. డా.శోభ రాళ్లపల్లి దర్శించిన సారస్వతా లోకము అనే అంశంపై మాట్లాడుతూ, రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ తెలుగు సాహిత్యంలోని విశాలమైన సారస్వత ప్రపంచాన్ని లోతుగా అధ్యయనం చేసి తమ రచనల ద్వారా పాఠకులకు పరిచయం చేసిన మహానుభావులని తెలిపారు. ఆయనకు ఉన్న విస్తృతమైన పాండిత్యం, సాహిత్యంపై ఉన్న అపారమైన అభిరుచి, పరిశీలనాత్మక దృష్టి కారణంగా సాహిత్యంలోని వివిధ ప్రక్రియలను సమగ్రంగా అర్థం చేసుకుని వాటి సౌందర్యాన్ని స్పష్టంగా వివరిస్తూ సాహిత్యాభిమానులకు మార్గదర్శకత్వం చూపారన్నారు. రాళ్లపల్లి వారు తమ రచనల ద్వారా తెలుగు సారస్వతాన్ని సమృద్ధిగా చేసి సాహిత్య లోకానికి చిరస్థాయిగా నిలిచే సేవలు అందించారని ఆమె కొనియాడారు. తరువాత నగరికి చెందిన తెలుగు పండితులు డా.మలేపట్టు పురుషోత్తమాచారి రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ జీవితం – రచనలు అనే అంశంపై మాట్లాడుతూ, రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ తెలుగు సాహిత్యం సంగీత రంగాలలో విశిష్టమైన సేవలు చేసిన మహనీయులని తెలిపారు. ఆయన జీవితమంతా సాహిత్యాభివృద్ధికి అంకితమై ఉండి అనేక విలువైన రచనలు చేసి తెలుగు భాషకు కీర్తి తీసుకొచ్చారని చెప్పారు. అనంతరం ఎస్‌వి విశ్వవిద్యాలయం విశ్రాంత అచార్యులు ఆచార్య దామోదర్ నాయుడు విమర్శకుడిగా రాళ్లపల్లి అనే అంశంపై ప్రసంగిస్తూ, రాళ్లపల్లి వారు తెలుగు సాహిత్యంలో విశిష్టమైన స్థానం పొందిన మహనీయులని కొనియాడారు. రాళ్లపల్లి కేవలం సంగీత విద్వాంసుడి గానే కాకుండా, సాహిత్యాన్ని లోతుగా అర్థం చేసుకుని విశ్లేషించే నిశితమైన విమర్శనా దృష్టి కలిగిన గొప్ప సాహిత్య విమర్శకుడిగా గుర్తింపు పొందారని చెప్పారు. వారి విమర్శలు లోతైన అధ్యయనం, నిష్పాక్షికత విశ్లేషణాత్మకతతో కూడి ఉండి తెలుగు సాహిత్య విమర్శకు విశేష సేవ చేశాయని వివరించారు.

# మున్సిపాలిటీల అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ

**నాయుడుపేట, సూళ్లూరుపేటలో రూ.30కోట్లతో అభివృద్ధి పనులు**

**17న సీఎం చంద్రబాబు చేతుల మీదుగా టిడ్కో గృహాల ప్రారంభోత్సవం**

**నాయుడుపేట మున్సిపల్ కౌన్సిల్ చివరి సమావేశం**

**కౌన్సిల్ చివరి సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులకు ఘనంగా వీడ్కోలు సత్కారం**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని నాయుడుపేట, సూళ్లూరుపేట మున్సిపాలిటీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే కాకుండా అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నారని సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. నాయుడుపేటలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవనంలో బుధవారం కౌన్సిల్ చివరి సమావేశాన్ని ఎమ్మెల్యే విజయశ్రీ, మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక అధ్యక్షతన నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే రెండు మున్సిపాలిటీలలో సుమారు 30 కోట్లకు పైగా వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా నాయుడుపేట పురపాలక సంఘ చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు పార్టీలకు అతీతంగా కృషిచేశారని ఆమె అభినందించారు. కౌన్సిల్ చివరి సమావేశం కావడంతో ఎమ్మెల్యే చైర్‌పర్సన్‌తో పాటు వైస్ చైర్మన్‌లు షేక్‌రఫీ, వెంకటకృష్ణారెడ్డి, కౌన్సిలర్లును, కమిషనర్ షేక్ ఫజులుల్లా, ఇతర శాఖల అధికారులు, సిబ్బందిని శాలువాలతో సత్కరించి అభినందించారు. చివరి సమావేశంలో సుమారు 2025 - 26 బడ్జెట్ ముగింపు నిల్వ, 2026-27 సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ అంచనాలను సైతం వెల్లడించారు. నాయుడుపేట, సూళ్లూరుపేట మున్సిపాలిటీలలో సుమారు 5వేలకు పైగా టిడ్కో గృహాలను 17వ తేదీన రాష్ట్ర అభివృద్ధి ప్రధాత సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రారంభించేందుకు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం, మేనేజర్ ఊరుకుందమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేడు ఓజిలిలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ వేడుకలు

**పార్టీ శ్రేణులు భారీగా తరలిరావాలని**

**మండల కన్వీనర్ పాదర్తి హరినాథ్ రెడ్డి పిలుపు**

**ఓజిలి,మేజర్ న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం నేడు మండల కేంద్రమైన ఓజిలిలో ఘనంగా నిర్వహించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ పాదర్తి హరినాథ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 9 గంటలకు ఓజిలి గ్రామంలోని బస్టాండ్ సెంటర్ వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి, వేడుకలను ఘనంగా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకలకు ఓజిలి మండలంలోని వైకాపా సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మండలంలోని అన్ని గ్రామాల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని హరినాథ్ రెడ్డి కోరారు.



## గ్రామస్థాయి అభివృద్ధికి కెఎస్‌ఎస్‌ల పాత్ర కీలకం

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మండల పరిధిలోని మహమ్మద్ పురం గ్రామపంచాయతిలో కుప్పం మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్ ఆధ్వర్యంలో కెఎస్ ఎస్ సమావేశాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు డోర్ టు డోర్ వెళ్లి వివరించాల్సిందిగా కెఎస్ఎస్ సభ్యులను కోరారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న సేవలను విస్తృతంగా ప్రజలకు తెలియజేయాలని నిర్ణయించబడిందని పేర్కొన్నారు.మహిళా సాధికారత, గ్రామ స్థాయి అభివృద్ధికి కెఎస్ఎస్ సభ్యులు కీలక పాత్ర పోషించాలని , అలాగే ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి దివాకర్, కడ నెంబర్ రామచంద్రన్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## వైఎస్సార్సీపీ నాయకుడికి జడ్పీటీసీ పరామర్శ

**రొంపిచెర్ల-మేజర్‌న్యూస్:** ప్రమాదవశాత్తూ గాయపడిన వైఎస్సార్సీపీ నాయకుడు గఫార్‌ను రొంపిచెర్ల జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి బుధవారం పరామర్శించారు. గఫార్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని తెలిపారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు మహబూబ్ బాషా, అల్లాబక్షు, మంజూర్, గురు, బావాజీ సాహెబ్, బుడన్ సాహెబ్, మబ్బాషా పాల్గొన్నారు.



## బాలికలు హెచ్‌పీవీ వ్యాక్సిన్ సద్వినియోగం చేసుకోవాలి



**రొంపిచెర్ల-మేజర్ న్యూస్:** గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను బాలికలు సద్వినియోగం చేసుకోవాలని రొంపిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దినేష్ కుమార్ నాయక్ సూచించారు. బుధవారం రొంపిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాట్లాడుతూ 14 సంవత్సరాల బాలికలకు గర్భాశ ముఖ క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) ముప్పును తగ్గించేందుకు ప్రభుత్వం ఉచితంగా హెచ్‌పీవీ టీకాలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి బాలిక ఈ టీకాను తప్పనిసరిగా వేయించుకోవాలని కోరారు. టీకా వేయించే ముందు బాలిక తల్లిదండ్రుల అనుమతి తీసుకోవాలని తెలిపారు. టీకా వేసిన అనంతరం కనీసం 30 నిమిషాల పాటు ఆరోగ్య కేంద్రంలోనే ఉండేలా చూసుకోవాలని సూచించారు. కొంత మందికి టీకా వేసిన ప్రదేశంలో నొప్పి, వాపు లేదా తేలికపాటి జ్వరం వచ్చే అవకాశం ఉంటుందని, అయితే ఇవి సాధారణంగా రెండు మూడు రోజుల్లో తగ్గిపోతాయని చెప్పారు. భవిష్యత్తులో గర్భాశ ముఖ క్యాన్సర్‌ను నివారించడంలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని బాలికలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ అమ్మణ్ణి, మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి, హెల్త్ సూపర్వైజర్ పంకజ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో జింక మృతి

**రొంపిచెర్ల-మేజర్‌న్యూస్:** వీధి కుక్కల దాడిలో ఒక జింక మృతి



చెందిన సంఘటన రొంపిచెర్ల మండలంలోని బొమ్మయ్యగారి పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ముంగరవాండ్లపల్లి సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సమీప అటవీ ప్రాంతం నుంచి వచ్చిన జింకపై గ్రామ పరిసరాల్లో తిరుగుతున్న వీధి కుక్కలు ఒక్కసారిగా దాడి చేశాయి. కుక్కలు జింకను పట్టుకుని పీక్కుతింటుండగా అక్కడి రైతు కె.వి.రెడ్డి (వేణు) గమనించారు. వెంటనే జింకను కాపాడేందుకు ప్రయత్నించారు. అయితే అప్పటికే కుక్కల దాడికి తీవ్రంగా గాయపడిన జింక మృతి చెందినట్లు తెలిపారు. ఈ విషయాన్ని స్థానికులు సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే రెవెన్యూ సిబ్బంది, పోలీసులు, పశు వైద్యశాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం పశువైద్యాధికారిణి డాక్టర్ ఉష జింక మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం నిబంధనల ప్రకారం జింక మృతదేహాన్ని అక్కడికక్కడే కాల్చివేసి తొలగించారు. ఈ ఘటనతో




గ్రామ పరిసరాల్లో వీధి కుక్కల సంచారం పెరిగిపోవడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని వీధి కుక్కల సమస్యను నివారించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

